తెలుగు ధార్మిక అధ్యాత్మిక మాసపత్రిక

పైగామ్ ఎ హిదాయత్

సంపుటి: 5 సంచిక: 2 ఫిబ్రవరీ 2017 వెల: 20/-

పర్యవేక్షకులు

మౌలానా ముహమ్మద్ అబ్దుల్ ఖవీ

సంపాదకులు

ముహమ్మద్ ఉమర్ ఫారూఖ్

అధ్వర్యం:

ముఫ్తీ సులైమాన్ అజ్మల్ మజాహిరీ

మీ సలహాలు, సందేహాలు,
ఫిర్యాదుల కొరకు సంప్రదించండి

Editor, Paigham e Hidayath,
17-1-391/2/79/A,
Khaja Bagh Colony,
Saidabad, Hyderabad - 500059.
Phone: 9030557865

బ్యాంక్ ఎకౌంట్ వివరాలు

Ac. no:035210011034204
MOHD ABDUL QAVI,
ANDHRA BANK,
MALAKPET BRANCH
IFSC Code: ANDB0000352

paighamehidayath.tk

ఫోన్ పై సంప్రదించువారు దయచేసి మగ్రిబ్ తరువాత కాల్ చేయగలరు.

విషయ సూచిక: | ఫెహ్‌రిస్తే మజామీన్:

ఖుర్‌ఆన్ సందేశం:

సూరే హుజ్‌రాత్ 5

హదీస్ సందేశం:

చాడీలు చెప్పడం 9

సీరతున్నబీ

ప్రవక్త (ﷺ) గారి వంశావళి 11

వనితావని:

హజ్రత్ ఫాతిమా (ర.జి) (చివరి భాగం) 14

ప్రత్యేక వ్యాసం

తల్లిదండ్రుల స్థానాన్ని గుర్తించండి 16

దీన్‌దార్ అంజుమన్ వాస్తవరూపం 21

దర్సే ఖుర్‌ఆన్:

సూరే హుజ్‌రాత్ 28

దర్సే హదీస్:

చొగల్ ఖోరీ 32

దర్సే సీరత్:

ఆప్ (ﷺ) కా ఖాన్‌దానీ నసబ్ 34

గోషె ఎ ఖవాతీన్:

హజ్రత్ ఫాతిమా (ర.జి) 38

ఖుసూసీ మజ్మూన్

దీన్‌దార్ అంజుమన్ కా అస్లీ చెహ్రా 41

మాఁ బాప్ కా ముఖామ్ 47

చరితార్థులు:

ఖాన్ బహదూర్ ఖాన్ 27

పత్రికలో రచయితలు వ్యక్తం చేసే అభిప్రాయాలు వారి స్వంతం. వారితో పత్రిక యాజమాన్యం, సంపాదకుడు ఏకీభవించవలసిన అవసరం లేదు.



بسم الله الرحمن الرحيم

قَالَتِ الْأَعْرَابُ آمَنَّا ۖ قُل لَّمْ تُؤْمِنُوا وَلَٰكِن قُولُوا أَسْلَمْنَا وَلَمَّا يَدْخُلِ
الْإِيمَانُ فِي قُلُوبِكُمْ ۖ وَإِن تُطِيعُوا اللَّهَ وَرَسُولَهُ لَا يَلِتْكُم مِّنْ أَعْمَالِكُمْ شَيْئًا ۖ
إِنَّ اللَّهَ غَفُورٌ رَّحِيمٌ ﴿١٤﴾

కాలతిల్ అరాబు ఆమన్నా కుల్ లమ్ తుఉ్మినూ వలాకిన్ కూలూ అస్లమ్నా వలమ్మా యద్ఖులిల్ ఈమాను ఫీ కులూబికుమ్ వ ఇన్ తుతీఉల్లాహ వ రసూలహూ లా యలిత్‌కుమ్ మిన్ ఆమాలికుమ్ షైఆ. ఇన్నల్లాహ గఫూరుర్ రహీమ్.

"మేము విశ్వసించాము" అని పల్లెవాసులు అంటున్నారు. (ఓ ప్రవక్తా !) వారికిలా చెప్పు: "నిజానికి మీరు విశ్వసించలేదు. కాని లొంగిపోయాము అని మాత్రం అనండి. వాస్తవానికి విశ్వాసం ఇంకా మీ హృదయాలలో ప్రవేశించలేదు. మీరు గనక అల్లాహ్‌కు, ఆయన ప్రవక్తకు విధేయత చూపితే, ఆయన మీ కర్మల (ప్రతిఫలం) లో ఏ మాత్రం కోత విధించడు. నిశ్చయంగా అల్లాహ్ క్షమాశీలి, దయాశీలి".

إِنَّمَا الْمُؤْمِنُونَ الَّذِينَ آمَنُوا بِاللَّهِ وَرَسُولِهِ ثُمَّ لَمْ يَرْتَابُوا وَجَاهَدُوا بِأَمْوَالِهِمْ
وَأَنفُسِهِمْ فِي سَبِيلِ اللَّهِ ۚ أُولَٰئِكَ هُمُ الصَّادِقُونَ ﴿١٥﴾

ఇన్నమల్ ముఉ్మినూనల్లజీన ఆమనూ బిల్లాహి వరసూలిహీ సుమ్మ లమ్ యర్‌తాబూ వ జాహదూ బిఅమ్వాలిహిమ్ వ అన్‌ఫుసిహిమ్ ఫీ సబీలిల్లాహి ఉలాయిక హుముస్ సాదికూన్.

అల్లాహ్‌ను, ఆయన ప్రవక్తను (దృఢంగా) విశ్వసించి, తరువాత ఎలాంటి సందేహానికి తావీయకుండా ఉంటూ, తమ ధనప్రాణాలతో అల్లాహ్ మార్గంలో పోరాడేవారే విశ్వాసులు. వారే సత్యవంతులు.

قُلْ أَتُعَلِّمُونَ اللَّهَ بِدِينِكُمْ ۚ وَاللَّهُ يَعْلَمُ مَا فِي السَّمَاوَاتِ وَمَا فِي الْأَرْضِ ۚ وَاللَّهُ بِكُلِّ شَيْءٍ عَلِيمٌ ﴿١٦﴾

కుల్ అతుఅల్లిమూనల్లాహ బిదీనికుమ్ వల్లాహు యాలము మా ఫిస్సమావాతి వ మా ఫిల్ అర్ది వల్లాహు బికుల్లి షైయిన్ అలీమ్

వారికి చెప్పు: ఏమిటీ, మీ ధార్మికత గురించి మీరు అల్లాహ్‌కే తెలియపర్చాలనుకుంటున్నారా? భూమ్యాకాశాలలో ఉన్న ప్రతిదీ అల్లాహ్‌కు తెలుసు. అల్లాహ్ ప్రతిదీ తెలిసినవాడు.

يَمُنُّونَ عَلَيْكَ أَنْ أَسْلَمُوا ۖ قُلْ لَا تَمُنُّوا عَلَيَّ إِسْلَامَكُمْ ۖ بَلِ اللَّهُ يَمُنُّ عَلَيْكُمْ أَنْ هَدَاكُمْ لِلْإِيمَانِ إِنْ كُنْتُمْ صَادِقِينَ ﴿١٧﴾

యమున్నూన అలైక అన్ అస్లమూ కుల్ లా తమున్నూ అలయ్య ఇస్లామకుమ్ బలిల్లాహు యమున్ను అలైకుమ్ అన్ హదాకుమ్ లిల్ ఈమాని ఇన్ కున్‌తుమ్ సాదికీన్

తాము ఇస్లాం స్వీకరించి నీకేదో ఉపకారం చేసినట్లుగానే వారు మాట్లాడుతున్నారు. (ఓ ప్రవక్తా !) వారికి చెప్పు: మీ ఇస్లాం స్వీకరణకు సంబంధించిన ఉపకారం నాపై పెట్టకండి. వాస్తవానికి మీరు సత్యవంతులే అయితే (తెలుసుకోండి), అల్లాహ్ విశ్వాసమార్గం చూపి మీకు మహోపకారం చేశాడు.

إِنَّ اللَّهَ يَعْلَمُ غَيْبَ السَّمَاوَاتِ وَالْأَرْضِ ۚ وَاللَّهُ بَصِيرٌ بِمَا تَعْمَلُونَ ﴿١٨﴾

ఇన్నల్లాహ యాలము గైబస్సమావాతి వల్ అర్ద్ వల్లాహు బసీరుమ్ బిమా తాఅమలూన్

"భూమ్యాకాశాలలో వున్న రహస్య విషయాలన్నీ అల్లాహ్‌కు బాగా తెలుసు (అన్న సంగతిని మీరు గ్రహించాలి). మీరు చేసేదంతా ఆయన చూస్తూనే ఉన్నాడు".

ఈ వచనములు అవతరించిన సందర్భం:

ఇమామ్ బగవీ రహ్మతుల్లాహి అలైహి వారి ఉల్లేఖనం ప్రకారం ఒకసారి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారి కాలంలో కరువు ఏర్పడింది. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు సంపన్నుల నుండి వసూలు చేసిన జకాత్ మరియు ఇతర దానధర్మాల ద్వారా అవస్థలలో ఉన్న ప్రజలను ఆదుకున్నారు. ఈ విషయం తెలిసిన కొందరు బనీ అసద్ తెగకు చెందిన పల్లెవాసులు మదీనా చేరుకుని, డబ్బు కోసం దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారి ముందు తమ నటన మొదలుపెట్టారు. హృదయంలో అల్లాహ్‌ను, ఆయన ప్రవక్త పట్ల ఏమాత్రం విశ్వాసము లేకపోయినా తాము కూడా విశ్వాసులేనని, జకాత్ డబ్బులు వారికి కూడా ఇవ్వాలని కోరారు. అంతటితో ఆగకుండా

మీరు జకాత్ సొమ్మును ఇవ్వడంలో మాకు ప్రాధాన్యత ఇవ్వాలి, ఎందుకంటే ఇతర తెగలవారు మీతో ఎన్నో సార్లు పోరాడారు, యుద్ధాలు చేశారు, విశ్వాసులకు నానా తిప్పలు పెట్టారు. ఆ తరువాతగాని వారు ఇస్లాం స్వీకరించలేదు. కాని మేము శతృత్వము ప్రదర్శించకుండా, మీకు ఎటువంటి ఇబ్బంది కలిగించకుండా, ఎటువంటి నష్టము చేకూర్చకుండా విశ్వసించాము అంటూ ఇస్లాం స్వీకరించి ఏదో ప్రవక్త గారికి ఉపకారము చేసినట్లు, వారికి ప్రవక్త గారు ఋణపడి ఉన్నట్లు మాట్లాడారు.

ఈ దుష్టులు కేవలం పేదల సొమ్ము అయిన జకాత్ డబ్బును మాత్రమే ఆశించి రాలేదు. కరువు వల్ల అత్యవసర వస్తువులు కూడా దొరక్క అవస్థలు పడుతున్న మదీనా వాసుల ఇక్కట్లను క్యాష్ చేసుకుందామనే దురాశతో మదీనాలో అడుగుపెట్టారు. ఇస్లామీయ బోధనలకు విరుద్ధముగా మదీనా బజారుల్లో అత్యవసర సరుకుల రేట్లను విపరీతంగా పెంచి అమ్మసాగారు. పరిశుభ్రతను విశ్వాసపు సగభాగమంటూ స్వచ్ఛతకు పరిశుద్ధతకు ఎంతో విలువ, ప్రాధాన్యతనిచ్చే ఇస్లాం ధర్మానికి కేంద్రమైన తొలి ఇస్లామీయ పట్టణము మదీనా వీదులో వారు ఎక్కడబడితే అక్కడ మలినముతో నింపేశారు.

ఇలా ఇస్లామీయ బోధనలకు భిన్నంగా ప్రవర్తిస్తూ, నోటితో తాము పక్కా విశ్వాసులమంటూ ప్రమాణాలు చేస్తున్న ఈ మునాఫిఖ్ (కపట విశ్వాసు)లనుదేశించి అల్లాహ్ తఆలా ఈ వచనాలను అవతరింపజేశారు.

అల్లాహ్ తఆలా ముందుగా వారి అసలు రూపాన్ని బయటపెడుతూ ఇలా అన్నారు:

(ఓ ప్రవకా !!!) ఈ పల్లెవాసులు కొందరు (బనీ అసద్ తెగవారు మీ వద్దకు వచ్చి) మేము విశ్వసించాము అని అంటున్నారు. (ఇవి అబద్ధపు మాటలు) వాస్తవానికి మీరు విశ్వసించలేదు అని (ఓ ప్రవక్తా !) మీరు వారితో చెప్పండి. (ఎందుకంటే విశ్వాసము అనేది మనస్సులో ఉంటుంది. మనస్సులో రవ్వంత విశ్వాసము కూడా లేకుండా, నోటితో మేము విశ్వసించాము అని అనేసినంతమాత్రాన ఎవరూ విశ్వాసులు కాలేరు. కాబట్టి మేము విశ్వాసులము అని అనకండి) కాకపోతే మేము (మిమ్మల్ని విశ్వసించనప్పటికీ మీతో కయ్యానికి దిగకుండా, మిమల్ని వ్యతిరేకించకుండా) మీకు లొంగిపోయాము అని మాత్రం చెప్పుకోవచ్చు. (ఓ ప్రవక్తా ! వారితో సూటిగా చెప్పేయండి) నిజానికి విశ్వాసం ఇంకా మీ హృదయాలలో ప్రవేశించలేదు (అని).

ఈ కపటుల అసలు రూపాన్ని బయలుపరచి ప్రవక్త గారితో వారికి సూటిగా ఇలా చెప్పండి అని ఆదేశించిన తరువాత కరుణామయుడు, కృపాశీలుడైన అల్లాహ్ సుబ్‌హానహూ వ తఆలా ఆ కపటులనుద్దేశించి ఇలా అంటున్నారు:

(మీరు ఇప్పటి వరకైతే విశ్వసించలేదు. కాని మీ హృదయాల్లో దాగిఉన్న విషయాన్ని సైతం తన ప్రవక్త ద్వారా బయలుపర్చడాన్ని చూసిన తరువాత అయినా సరే మీరు ఆలోచించి, వాస్తవాన్ని గ్రహించి, మనస్ఫూర్తిగా విశ్వసించి ఇకనుండి) మీరు గనక అల్లాహ్‌కు, ఆయన ప్రవక్తకు విధేయత చూపినట్లయితే ఆయన (ఇంత కాలం మీరు చూపిన అవిధేయత కారణంగా ఇకపై మీరు చేసే) మీ కర్మల (ప్రతిఫలం) లో ఏ మాత్రం కోత విధించడు. (అనగా మీ పూర్వ పాపాలన్నింటినీ క్షమించివేస్తాడు). (ప్రవక్తను మోసగించాలని, పేదల సొమ్మును కబళించాలని, ప్రజల ఇక్కట్లను అడ్డుపెట్టుకుని ధనం కూడబెట్టాలని చూసిన మిమల్ని కూడా విశ్వసించి, పశ్చాత్తాపముతో తౌబా చేసుకుని సజ్జనులలో

చేరే అవకాశాన్ని ఇస్తున్న ఆ) అల్లాహ్ నిశ్చయంగా క్షమాశీలి, దయాశీలి".

ఆ పై అల్లాహ్ నిజమైన విశ్వాసులు ఎవరో తెలుపుతూ ఇలా అన్నారు:

(ఈ విషయం మనసులో ముద్రవేసుకోండి) అల్లాహ్‌ను, ఆయన ప్రవక్తను (దృఢంగా) విశ్వసించి, తరువాత ఎలాంటి సందేహానికి తావీయకుండా ఉంటూ, తమ ధనప్రాణాలతో (అంటే లౌకిక జీవితపు, సిరిసంపల వ్యామోహము లేకుండా అల్లాహ్ ప్రసాదితమైన ధన, ప్రాణాలతో) అల్లాహ్ మార్గంలో (అన్ని విధాలా) పోరాడేవారే (నిజమైన) విశ్వాసులు. వారే (విశ్వసించాము అన్న తమ వాదనలో) సత్యవంతులు.

ఆ తరువాత వారి మూర్ఖత్వాన్ని చూపుతూ ఇలా అంటున్నారు:

(ఓ ప్రవక్తా !) వారికి చెప్పు: ఏమిటీ, మీ ధార్మికత గురించి మీరు అల్లాహ్‌కే తెలియపర్చాలనుకుంటున్నారా? (ఆయనకు ఏమీ తెలీదని అనుకున్నారా? ఎంత మూర్ఖత్వం, ఎంత అమాయకత్వం. గుర్తుంచుకోండి) భూమ్యాకాశాలలో ఉన్న ప్రతిదీ అల్లాహ్‌కు తెలుసు. అల్లాహ్ ప్రతిదీ తెలిసినవాడు. (మీ హృదయాల్లో దాగున్న కపటాన్ని సైతం బయలు పర్చడమే దీనికి ఒక నిదర్శనం)

ఇక వారి రెండవ మూర్ఖత్వము గురించి ప్రస్తావిస్తూ ఇలా అన్నారు:

(ఓ ప్రవక్తా ! వీరి అవివేకాన్ని చూడు) తాము ఇస్లాం స్వీకరించి నీకేదో ఉపకారం చేసినట్లుగానే వారు మాట్లాడుతున్నారు. (ఓ ప్రవక్తా !) వారికి చెప్పు: మీ ఇస్లాం స్వీకరణకు సంబంధించిన ఉపకారం నాపై పెట్టకండి. (ఎందుకంటే) వాస్తవానికి మీరు (మీ మాటలో) సత్యవంతులే అయితే (నిజంగా మీరు విశ్వసించి ఇస్లాంను అనుసరించినట్లయితే, అది మా పై మీ ఉపకారము కాదు) అల్లాహ్‌నే విశ్వాసమార్గం చూపి మీకు మహోపకారం చేశాడు.

కాబట్టి ఇకనైనా అసలు విషయాన్ని గ్రహించండి, ఇలాంటి అబద్దాలతో ప్రవక్తను మోసం చేసే విఫల ప్రయత్నాలను మానండి. ఈ ప్రయత్నాలు ఎన్నటికీ ఫలించవు. ఎందుకంటే) "భూమ్యాకాశాలలో వున్న రహస్య విషయాలన్నీ అల్లాహ్‌కు బాగా తెలుసు మీరు చేసేదంతా ఆయన చూస్తూనే ఉన్నాడు".

నేతాజీ కుడిభుజం కల్నల్ నిజాముద్దీన్ ఇకలేరు

1943లో భారత జాతీయ సైన్యాన్ని పునరుద్దరించి 'చలో ఢిల్లీ' అంటూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఇచ్చిన పిలుపు మేరకు భారత జాతీయ సైన్యంలో చేరి, తమ నిబద్ధత, కార్యదక్షతతో షుభాష్‌ను మెప్పించి ముందు తన వాహన డ్రైవర్‌గా, ఆ తరువాత అంగరక్షకుడిగా, వ్యక్తిగత సహాయకునిగా నియమించబడి దేశం కోసం సాయశక్తులా కృషి చేసిన, నేతాజీ ప్రాణానికి తన ప్రాణం అడ్డు పెట్టి శత్రువు కాల్చిన మూడు బుల్లెట్లు శరీరములోకి దించుకున్న యోధుడు ఈ నెల 6వ తేదీన ఈ లోకాన్ని విడిచారు. అల్లాహ్ వారికి స్వర్గాన్ని ప్రసాదించుగాక. ఆమీన్...

వారు, వారు అందించిన సేవల గురించి తెలుసుకోవాలన్న ఆశక్తికలవారు సయ్యద్ నశీర్ అహ్మద్ గారు వ్రాసిన ఆధారపూరిత గ్రంథం "చరితార్థులు" చదవగలరు.

నాలుకతో సంబంధం కలిగి ఉన్న దురలవాట్లలో "చాడీలు" కూడా ఒక రకం. చాడీలు చెప్పడం మహా పాపమని, ఈ దురలవాటుకు దూరంగా ఉండమని మహాప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ తీవ్రంగా హెచ్చరించారు.

ఒక మనిషి గురించి మరొక మనిషికి చెడుగా చెప్పి అతని పట్ల మరొకతని మనసులో అనుమానాలు రేకెత్తించి, వారి మధ్య సంబంధాలను చెడగొట్టే దురలవాటును "చాడీలు" అంటారు. మానవులు పరస్పరం సత్సంబంధాలు కలిగి ఉండడం, పాలు తేనెలా అన్యోన్యంగా కలిసి ఉండడం ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారి బోధనల్లోని ప్రథమ లక్ష్యం. ఈ లక్ష్యానికి తూట్లు పొడుస్తూ, మానవుల మధ్య విద్వేష వైషమ్యాలు పెంపొందించడం మహా పాపం. ఈ చాడీల దుష్పరిణామాలను ఇహలోకంలోనే కాకుండా, పరలోకంలో అనుభవించక తప్పదని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ హెచ్చరించారు.

హుజ్రత్ హుజైఫా రజియల్లాహు అన్హు వారి ఉల్లేఖనం ప్రకారం "చాడీలు చెప్పేవాడు స్వర్గంలోకి ప్రవేశించలేడు" అని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు సెలవిచ్చారు.

సంగ్రహణం:

అంటే, చాడీలు చెప్పే దురలవాటు, స్వర్గ ప్రవేశాన్ని అడ్డుకునే మహాపాపాల్లో ఒకటన్నమాట. ఈ పైశాచిక అలవాటు కలిగిన మనిషి స్వర్గంలోకి ప్రవేశించలేడు. అయితే అల్లాహ్ తన కరుణ కటాక్షాలతో అతణ్ని క్షమిస్తే తప్ప. చాడీలు చెప్పే ఏ మనిషీ స్వర్గ ప్రవేశానికి అర్హుడు కాడు.

ఎవరిని చూస్తే అల్లాహ్ గుర్తుకొస్తాడో వారు అల్లాహ్‌కు ప్రియమైన దాసులు. చాడీలు చెప్పేవారు, మిత్రుల మధ్య విభేదాలు సృష్టించేవారు, సౌశీల్యవంతులైన దైవదాసులను పాపాలు, కష్టాలు, బాధలకు గురి చేయ్యాలనే తలంపుతో వారి వెంటపడేవారు అల్లాహ్ దృష్టిలో అత్యంత నీచులు".

సంగ్రహణం:

ఈ హదీసులో మంచివారు అంటే, దైవప్రియులని అర్థం. అలాంటి వారిని చూడగానే దైవం గుర్తొస్తాడు అని చెప్పడం జరిగింది. అంటే, మంచివాళ్లు, దైవాన్ని నమ్మే విశ్వాసులు ఎవరినీ నొప్పించరు. అందరిమేలును కాంక్షించే వారై ఉంటారు. మంచివాళ్ళను చూస్తే దైవం గుర్తుకురావాలి. అదే వారు మంచివారనడానికి గుర్తు.

పోతే చెడ్డవారు, నీచులు–వీరు స్వతహాగా చాడీలు చెప్పే నైజం కలిగినవారై ఉంటారు. ఒకరిపై ఒకరికి చాడీలు చెప్పి, చెప్పి వారి మధ్య విభేదాలు

సృష్టిస్తారు. సౌశీల్యవంతులైన దైవదాసులను అవమానంపాలు చేయాలని, వారి గౌరవ మర్యాదలను బజారుపాలు చెయ్యాలని, వారిని కష్టపెట్టాలని కాచుకొని కూర్చుంటారు. ఇలాంటి వారు అల్లాహ్ దృష్టిలో అత్యంత నీచులు.

కనుక స్నేహం, సహచర్యం కోసం మంచివాళ్ళను ఎన్నుకోవాలి. ఎవరి సమక్షంలో మనసుకు ప్రశాంతత సిద్ధిస్తుందో, ఎవరిని చూస్తే దైవం గుర్తుకు వస్తాడో అలాంటి వారి సహచర్యాన్ని ఎంపిక చేసుకోవాలి.

దీనికి భిన్నంగా, ఎప్పుడూ ఎవరో ఒకరిని గురించి చెడుగా చెప్పుకునేవారు, దైవం అన్నా, దైవధర్మం అన్నా అంతగా విశ్వాసం లేనివారు, మంచివాళ్ళను ఆడిపోసుకోవడం, వారిని అవమానపరచడం, వారిని కష్టనష్టాలకు గురిచేయాలని కాచుకుకూచునే వారికి, వారి దుష్ప్రభావాలకు బహుదూరంగా ఉండాలి.

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ ఇలా సెలవిచ్చారని హాజ్రత్ అబ్దుల్లాహ్ ఇబ్నె అస్-ఊద్ రజియల్లాహు అన్హు ఉల్లేఖించారు: "నా మిత్రుల్లో ఏ ఒక్కరూ మరొకరి విషయాలను నాకు చేరవేయకండి. (ఎందుకంటే) నేను మిమ్మల్ని కలుసుకున్నప్పుడు (మీ అందరిపట్ల) నా హృదయం రోగ రహితంగా (నిర్మలంగా) ఉండాలని కోరుకుంటున్నాను."

సంగ్రహణం:

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ ఈ హదీసు ద్వారా తన ఉమ్మత్‌కు ఒక చక్కని ఉపదేశం చేశారు. చెప్పుడు మాటలు మనుషుల మధ్య అపనమ్మకాన్ని సృష్టిస్తాయి. అందుకని ఒకర్ని గురించి మరొకరు చెప్పుకోవడంగాని, వినడంగాని శోభించే విషయం కాదు. (అయితే షరియత్ అవసరాలు, ధార్మిక వ్యూహాల ప్రకారం ఇది అవసరమైనప్పుడు దీనికి మినహాయింపు ఉంది.)

హాజ్రత్ అలీ బిన్ హుసైన్ జైనుల్ ఆబిదీన్ రహ్మతుల్లాహి అలైహి గారి ఉల్లేఖనం ప్రకారం దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ "తనకు అవసరం లేని మరియు ప్రయోజనం చేకూర్చని విషయాలను త్యజించడం మనిషి ధార్మిక పరిపూర్ణత లోని ఓ భాగం" అని సెలవిచ్చారు.

(ముస్నదే అహ్మద్)

సంగ్రహణం:

అనవసరమైన, ప్రయోజనం లేని మాటలు మాట్లాడకపోవడం, పనికిమాలిన సొల్లు కబుర్లతో కాలక్షేపం చేయకుండా తమను తాము రక్షించుకోడం ఈమాన్ పరిపూర్ణతకు నిదర్శనం. దీనివల్ల మనిషి ధార్మిక తేజంతో వెలిగిపోతుంటాడు. ఈ సుగుణాన్నే ఈ హదీసులో వివరించడం జరిగింది.

విపత్తుల నుండి రక్షణ కోసం

హాజ్రత్ ఉస్మాన్ రజియల్లాహు అన్హు వారి ఉల్లేఖనం ప్రకారం దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు ఈ విధంగా సెలవిచ్చారు:

ఎవరైతే ఉదయాన్నే ఈ దుఆ మూడు సార్లు చదువుతాడో అతడు సాయంత్రము వరకు ఎటువంటి ఆకస్మిక ఆపదలకు గురికాడు. అలాగే సాయంత్రం మూడు సార్లు చదివితే ఉదయం వరకు ఆకస్మిక ఆపదల నుండి దూరంగా ఉంటాడు. ఆ దుఆ:

"బిస్మిల్లాహిల్లజీ లాయజురు మఅ ఇస్మిహీ షైఉన్ ఫిల్ అర్ది వలా ఫిస్సమాయి వహువస్ సమీఉల్ అలీమ్"

(అబూదావూద్: 5088; తిర్మిజీ: 3388)

ప్రవక్త ﷺ గారి వంశావళి

అబ్దుల్ ముత్తలిబ్ కుమారుడైన అబ్దుల్లాహ్ మహనీయ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి తండ్రి. వంశ పరంపర: ముహమ్మద్ బిన్ అబ్దుల్లాహ్ బిన్ అబ్దుల్ ముత్తలిబ్ బిన్ హాషిమ్ బిన్ అబ్ద మునాఫ్ బిన్ ఖుసై బిన్ కిలాబ్ బిన్ ముర్రా బిన్ కఅబ్ బిన్ లువై బిన్ గాలిబ్ బిన్ ఇల్యాస్ బిన్ ముజర్ బిన్ నజ్జార్ బిన్ మఅద్ బిన్ అద్నాన్.

మహనీయ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు ఖురైష్ వంశానికి చెందినవారు. ఖురైష్ వంశం అరబ్బుల్లో ఎంతో ఉన్నతమైన, ఆదరణీయమైన వంశంగా కొనియాడబడుతూ వచ్చింది. అరబ్బులు ప్రవక్త ఇబ్రాహీమ్ అలైహిస్సలామ్ గారి జైష్ఠ పుత్రుడు అయిన ఇస్మాయీల్ అలైహిస్సలామ్ గారి వంశానికి చెందిన వారు. ఖురైష్ వంశీయులు కాబా గృహ నిర్వాహకులుగా హజ్ యాత్రీకులకు నీటి వసతి కల్పించటం, వారికి భోజన సదుపాయాలు సమకూర్చటం లాంటి సేవలందించేవారు.

1. హాషిమ్:

ఈయన గొప్ప కీర్తిప్రతిష్టలు గల వ్యక్తి. కాబా గృహ నిర్వాహకుడిగా ఎన్నికయ్యారు. దీనివల్ల వీరి ఖ్యాతి మరింత పెరిగింది. హజ్ యాత్రికులకు భోజన సదుపాయాలు కల్పించిన మొదటి వ్యక్తిగా చరిత్ర ఈయన్ను గుర్తిస్తోంది. ఈయన గారి ..... అయితే యాత్రికుల కోసం రొట్టె, మాంసం తయారు చేసి పెట్టే వారు గనక "హాషిమ్" అన్న బిరుదు లభించింది. ఈ కారణంగానే ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారి వంశాన్ని హాషిమీ అని కూడా పిలుస్తారు. ఆ బిరుదే తర్వాత ఆయన పేరుగా ఖ్యాతికెక్కింది. ఖురైషుల కోసం సంవత్సరానికి రెండు ప్రయాణాలు నిర్ధారించింది కూడా ఈయనే. పకటి చలికాలంలో, రెండవది ఎండా కాలంలో.

2. అబ్దుల్ ముత్తలిబ్:

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి తాత, హాషిమ్ కుమారుడు అబ్దుల్ ముత్తలిబ్ ఖురైష్ వంశానికి నాయకుడు. ఈయన కాబా గృహ హజ్ యాత్రికుల నిర్వాహకుడు. అబ్దుల్ ముత్తలిబ్‌కు 10 మంది సంతానం. వారందరిలో ప్రముఖులు, ప్రసిద్ధికెక్కిన వారు 1. అబ్దుల్లాహ్, 2. అబూ తాలిబ్, 3. హజ్రత్ హమ్జా, 4. హజ్రత్ అబ్బాస్, 5. అబూ లహబ్.

ఆయనకు ఆరుగురు కూతుళ్ళు. 1. ఉమ్మే హకీమ్, 2. ఆతికా, 3. సఫియ్యా, 4. బర్రా, 5. ఉర్వా, 6. ఉమైమా. అబ్దుల్ ముత్తలిబ్ జీవితకాలంలో కాబా గృహానికి సంబంధించిన రెండు సంఘటనలు చోటు చేసుకున్నాయి.

1. జమ్ జమ్ బావి త్రవ్వకం, 2. ఏనుగుల సంఘటన.

జమ్ జమ్ బావి త్రవ్వకం

ఒక సుదీర్ఘకాలం గడవటం వల్ల "పూడిపోయిన జమ్ జమ్ బావిని వెలికి తియ్యి" అని అబ్దుల్ ముత్తలిబ్ గారికి కలలో ఆజ్ఞాపించబడటంతోపాటు, ఆ బావి స్థలం సయితం వర్ణించడం జరిగింది. అప్పుడు ఆయన బావి త్రవ్వనారంభించారు. చివరికి నీళ్ళు రానే వచ్చాయి. అప్పటి నుండి జమ్ జమ్ నీటిని హజ్ యాత్రికులకు త్రాపించసాగారు అబ్దుల్ ముత్తలిబ్.

2. ఏనుగుల సంఘటన

క్లుప్తంగా చెప్పాలంటే అబిసీనియా చక్రవర్తి అయిన నజాషీ గవర్నర్‌గా యమన్‌లో ఉంటున్న అబ్రహా, అరబ్బులు కాబా గృహం వైపు ప్రయాణాలు చేయడం చూసి 'సన్‌ఆ' అనే ప్రాంతంలో బ్రంహ్మాండమైన ఓ చర్చీని నిర్మించాడు. అరబ్బులు కాబాను వదిలి ఈ చర్చీ వైపు ఆకర్షితులవ్వాలన్నది అతని ఉద్దేశం. ఇది విన్న కనాన్ తెగకు చెందిన ఒక వ్యక్తి రాత్రి సమయంలో ఆ చర్చీలో ప్రవేశించి దాన్ని మలిన పర్చాడు. దాంతో అబ్రహా క్రోధావేశంతో ఊగిపోయాడు. 60 వేల మంది సైనికుల్ని తీసుకుని కాబా గృహాన్ని నేలమట్టం చేసే దురుద్దేశంతో బయలుదేరాడు. తన స్వారీ కోసం పెద్ద ఏనుగును ఎన్నుకున్నాడు. అతని సైన్యంలో తొమ్మిది లేదా పదమూడు ఏనుగులున్నాయి. అబ్రహా మక్కా పట్టణం పొలిమేరలకు చేరగానే సైన్యం ముందు నడుస్తున్న ఓ ప్రత్యేక ఏనుగు హఠాత్తుగా ఆగిపోయి, నేల మీద చతికిలబడింది. శత విధాల ప్రయత్నించినా అది కదల్లేదు. విచిత్రం ఏమిటంటే ఉత్తర, దక్షిణ, తూర్పు దిక్కుకు తిప్పి అదిలిస్తే చాలు అది పరుగెత్తేది. కాని కాబా వైపు తిప్పగానే అది మొండికేసేది. అంతలోనే అల్లాహ్ వారి మీదకి అబాబిల్ అనే పక్షుల్ని గుంపులు గుంపులుగా పంపాడు. అవి వారి మీద కంకర్రాళ్ళు విసిరేవి. దాంతో వారు పశువులు తిని తొక్కి వేసిన పొట్టులా సర్వనాశనం అయ్యారు. ప్రతి పక్షితోటే మూడు కంకర్రాళ్ళుండేవి. ఒకటి నోటిలో, రెండు కాళ్ళలో. ఆ రాళ్ళు తగిలిన ప్రతి వ్యక్తి అవయవాలు ఊడి క్రింద పడసాగాయి. వారంతా సర్వనాశనమైపోయారు. అల్లాహ్ అబ్రహాను ఓ వ్యాధికి గురిచేశాడు. ఆ వ్యాధి కారణంగా అతని చర్మం చిట్లి మాంసం క్రింద పడసాగింది. దానికితోడు విపరీతమైన దురద కూడా ఉండేది. అతను 'సన్‌ఆ' చేరగానే మృత్యు వాతన పడ్డాడు. ఏనుగుల సంఘటన ముహర్రమ్ నెలలో జరిగింది. అంటే దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి ఆగమనానికి, జననానికి యాభై లేదా యాభై ఐదు రోజుల ముందు అన్నమాట.

మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి పితామహులు అబ్దుల్లాహ్

అబ్దుల్లాహ్ గారి తల్లి పేరు ఫాతిమా. అబ్దుల్ ముత్తలిబ్ సంతానంలోకెల్లా అందమైనవారు, ఆకర్షణ గలవారు. 16 మంది సంతానములో అబ్దుల్ ముత్తలిబ్‌కు అయనే ఎక్కువ ప్రియతముడు. ఆయన 'జబీహ్' (బలివ్వబడినవాడు)గా పిలవబడేవారు. ఎందుకంటే వారి తండ్రి అబ్దుల్ ముత్తలిబ్ గారు తనకు 10 మంది మొగ సంతానము కలిగితే వారిలో ఒకరిని కాబా గృహం వద్ద బలిస్తానని మొక్కుకున్నారు. 10 మంది మొగసంతానం కలిగాక ఒక రోజు తన మొక్కుబడిని తీర్చడానికి వారందరి పేర్లు బాణాలపై వ్రాసి వాటిని "హుబుల్" విగ్రహ పూజారికిచ్చారు. అతను ఆ కాలపు ఆచారము ప్రకారం వాటిని తిప్పి ఒక బాణం తీయగా అబ్దుల్లాహ్ పేరు వచ్చింది. అంతే, మరో ఆలోచనలేకుండా వారు అబ్దుల్లాహ్‌ను బలివ్వడానికి సిద్ధమైపోయారు. ఖురైష్ ప్రజలంతా

వారిని బలివ్వద్దని వారించారు. బంధుమిత్రు లందరూ వారిని ఆపేందుకు ప్రయత్నించారు.

వారందరినీ ఉద్దేశించి "మరి నా మొక్కుబడి సంగతేంటి? అని అబ్దుల్ ముత్తలిబ్ గారన్నారు. మంత్రగత్తె వద్దకు వెళ్ళి ఈ సమస్యకు పరిష్కారం అడుగుదాం అని అక్కడున్నవారందరూ సలహా ఇచ్చారు. ఆ మంత్రగత్తె.... "అబ్దుల్లాహ్ పేరున పది ఒంటెలకు పాచికలు వేసి చూడండి. ఒకవేళ అబ్దుల్లాహ్ పేరున వస్తే మరో పది చేర్చండి. ఇలా అతని ప్రభువు ప్రసన్నుడయ్యే వరకు చేయండి. ఎప్పుడైతే ఒంటెల పేరు మీద వస్తుందో అప్పుడు ఒంటెల్ని బలివ్వండి" అని సలహా ఇచ్చింది.

అబ్దుల్ ముత్తలిబ్ మంత్రగత్తె చెప్పినట్లే పాచికలు వేసి చూశారు. అబ్దుల్లాహ్ పేరే వచ్చింది. మరో పది ఒంటెలు చేర్చి మళ్ళీ పాచికలు వేశారు. రెండవ సారి కూడా అబ్దుల్లాహ్ పేరే వచ్చింది. ఇలా పది పది ఒంటెలు చూర్చుకుంటూ పోతూ ఒంటెల సంఖ్య 100కు చేరుకున్నాక ఒంటెల పేరు వచ్చింది. అప్పుడు ఆయనకు బదులు 100 ఒంటెలను బలిచ్చారు. ఆ తరువాత కాబాకు అర్పించిన ఆ ఒంటెల మాంసాన్ని ఏ మనిషీ ముట్టకుండా, ఏ తోడేలూ దగ్గరికి రాకుండా అలాగే పడేశారు.

హజ్రత్ ఇస్మాయీల్ అలైహిస్సలామ్ వారిలానే అబ్దుల్లాహ్ కూడా బలిపీఠము వరకు వెళ్ళి దైవానుగ్రహముతో తిరిగి వచ్చారని ప్రజలు హజ్రత్ ఇస్మాయీల్ అలైహిస్సలామ్ వారిని పిలిచినట్లే వార్ని కూడా "జబీహ్' అని పిలవసాగారు. స్వయంగా దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు కూడా ఓ సందర్భాన "అన ఇబ్నుజ్జబీహతైన్" (నేను ఇద్దరు జబీహ్‌ల కుమారుడ్ని) అని అన్నారు. అనగా ఒక జబీహ్ తన సొంత తండ్రి అబ్దుల్లాహ్ అయితే మరో జబీహ్ వారి వంశపు పూర్వ తరాలలో వచ్చే హజ్రత్ ఇస్మాయీల్ అలైహిస్సలామ్ వారన్నమాట.

మాతృమూర్తి

అబ్దుల్ ముత్తలిబ్ గారు తన ముద్దుల కొడుకు పెళ్ళి కోసం వహబ్ బిన్ అబ్దు మునాఫ్ కుమార్తె 'ఆమినా'ను మధువుగా ఎంపిక చేశారు. ఆమె ఖురైష్ వంశస్థుల్లో కెల్లా వంశం రీత్యాను, హోదా అంతస్థుల దృష్ట్యానూ పుణ్య స్త్రీగా పరిగణించబడేది. ఆమె తండ్రి 'బనూ జహ్రా' తెగ నాయకుడు. ఆ సుగుణాల రాసితో అబ్దుల్లాహ్ వివాహం జర్పించారు. కొన్నాళ్ళ తర్వాత అబ్దుల్ ముత్తలిబ్ ఖర్జూరాల కోసమని కొడుకును మదీనా పట్టణానికి పంపారు. అబ్దుల్లాహ్ అక్కడే మరణించారు. మరో కథనం ప్రకారం: అబ్దుల్లాహ్ వ్యాపార నిమిత్తం సిరియా వెళ్ళాల్సి వచ్చింది. తిరుగు ప్రయాణంలో మదీనాలో విడిది చేశారు. అప్పుడు ఆయన జ్వరంతో బాధపడుతూ అక్కడే కాలధర్మం చెందారు. అప్పటికే ఆయన వయసు 25 సంవత్సరాలు. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్, తల్లి కడుపులో ఉండగానే ఈ సంఘటన జరిగింది. అబ్దుల్లాహ్ తన వెనక వదిలి వెళ్ళిన ఆస్తిలో మొత్తం ఐదు ఒంటెలు, కొన్ని గొర్రెలు, 'ఉమ్మె ఐమన్'గా పిలవబడే నీగ్రో బానిస స్త్రీ. ఆమె గారే మొదట ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారిని ఒడిలో తీసుకున్న అదృష్టవంతురాలు.

మీ సలహాలు, సందేహాలు,
ఫిర్యాదుల కొరకు సంప్రదించండి

Editor, Paigham e Hidayath,
17-1-391/2/79/A,
Khaja Bagh Colony,
Saidabad, Hyderabad - 500059.
Phone: 9030557865

హజ్రత్ ఫాతిమా జైనె రసూలుల్లాహ ﷺ

దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు దివంగతులవడానికి కొన్ని రోజులు పూర్వం హజ్రత్ ఫాతిమా రజియల్లాహు అన్హా వారు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారిని వరామర్శించడానికి హజ్రత్ ఆయిషా రజియల్లాహు అన్హా వారి గదికి వచ్చారు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు ఎంతో ప్రేమతో వారిని తమ వద్ద కూర్చోబెట్టుకున్నారు. ఆమె చెవిలో మెల్లగా ఏదో మాటచెప్పారు. అది విని ఆమె ఏడ్వసాగారు. తరువాత చెవిలో మళ్ళీ మరోమాట చెప్పారు. అది విని ఆమె నవ్వసాగారు. వెళ్ళేటప్పుడు "ఫాతిమా ! నువ్వ నవ్వటం, ఏడ్వటంలో రహస్యం ఏమిటి?" అని హజ్రత్ ఆయిషా రజియల్లాహు అన్హా వారు దర్యాప్తుచేశారు. దానికి "దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు గోప్యంగా వుంచినదానిని నేను బహిర్గతం చేయలేను" అని జవాబిచ్చారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు పరమపదించిన తరువాత ఓ రోజు హజ్రత్ ఆయిషా రజియల్లాహు అన్హా వారు ఆ రోజు జరిగిన విషయం గురించి హజ్రత్ ఫాతిమా రజియల్లాహు అన్హా గారిని మళ్ళీ ప్రశ్నించగా హర్రుత్ ఫాతిమా రజియల్లాహు అన్హా వారు ఇలా అన్నారు: "ఆ రోజు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు నన్ను మొదటిసారి దగ్గరకు పిలిచి నా చెవిలో ఇలా అన్నారు: ఎప్పుడూ జిబ్రయీల్ అలైహిస్సలామ్ వారు ఏడాదికి ఒక్కసారి దివ్యఖుర్ఆన్ వినిపించేవారు. ఈ ఏడాది రెండుసార్లు వినిపించారు. దీనితో నా మరణ సమయం ఆసన్నమైందని భావిస్తున్నాను. దానికి నేను ఏడ్చాను. తరువాత నన్ను మళ్ళీ దగ్గరకు పిలిచి 'నా కుటుంబీకులలో అందరికన్నా ముందు నువ్వే నాకు చేరుతావు' అని అన్నారు. ఆ మాటతో సంతోషించి నేను నవ్వాను."

మరణానికి ముందు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు పదే పదే స్మృహ కోల్పోయేవారు. దానితో హజ్రత్ ఫాతిమా రజియల్లాహు అన్హా వారి మనస్సు చలించిపోయేది.

ప్రవక్త స్లల్లాహు అలైహి వసల్లమ్ వారి మరణంతో హ్రజత్ ఫాతిమా రజియల్లాహు అన్హా వారిపై దుఖ్ఖం కట్టలు తెంచుకుంది. దేవా ! ఫాతిమా ఆత్మను ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ వద్దకు చేర్చు, నాకు వారి దర్శనభాగ్యం కల్పించు. ప్రళయదినాన వారి సిఫారసుకు అర్హత కల్పించు అని వేడుకునేవారు.

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారి అంత్యక్రియలు పూర్తయిన తరువాత సహచరులు సంతాపం ప్రకటించేందుకు ఆమె వద్దకు వచ్చేవారు. కాని ఆమెకు ఏమాత్రం సంతృప్తి కలిగేది కాదు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు మరణించిన

తరువాత హజ్రత్ ఫాతిమా రజియల్లాహు అన్హా వారిని ఎవ్వరూ నవ్వుతూ చూడలేదు.

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు పరమపదించిన తరువాత ఆస్తి వివాదం తలెత్తింది. ఫదక్ అనే ఓ పొలమును దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు కొందరికి కౌలుపై రాబడిలో సగభాగం వారు తీసుకుని సగభాగం దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్‌కు ఇచ్చేటట్లు షరతు పై ఇచ్చారు. దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు తన భాగంలో నుంచి కొంత కుటుంబీకుల కోసం ఖర్చుపెట్టేవారు. మిగిలినదంతా ప్రయాణికులు, అగత్యపరులకు వెచ్చించేవారు. హజ్రత్ ఫాతిమా రజియల్లాహు అన్హా వారికి కొందరు ఫదక్ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారి సొంత పొలమని, దాని వారసురాలివి నీవేనని చెప్పారు. దాంతో ఆమె హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజియల్లాహు అన్హు వారి వద్ద ఫదక్ ఆస్తి కోసం దావా వేశారు.

"ఓ ఫాతిమా ! దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారి కుటుంబీకుల్ని నేను నా కుటుంబీకుల కన్నా అమితంగా ప్రేమిస్తాను, ఇబ్బంది ఏమిటంటే ప్రవక్తలు వదిలిన ఆస్తి సదఖాగా భావించబడుతుంది. అందులో వారసత్వం సమస్య తలెత్తదు కనుక ఆస్తి పంపకం చేయలేను. అయితే ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారి హయాములో వారి కుటుంబీకులు పొందిన ఆదాయం ఇప్పుడూ పొందవచ్చు" అని జవాబిచ్చారు. హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజియల్లాహు అన్హు వారి ఈ మాటలతో హజ్రత్ ఫాతిమా రజియల్లాహు అన్హా వారు ఎంతో విస్మయానికి గురయ్యారు.

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు దివంగతులైన తరువాత హజ్రత్ ఫాతిమా రజియల్లాహు అన్హా వారు వ్యదాభరితంగా ఉ దాసీనంగా ఉండసాగారు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారి మరణానికి 6 నెలల తరువాత రమజాన్ నెల హిజ్రీ 11వ శకంలో ఆమె కూడా స్వర్గస్తులయ్యారు. తన మరణానికి ముందు అస్మా బిన్తే ఉమైస్ రజియల్లాహు అన్హాను పిలిచారు. నా జనాజా తీసుకెళ్లేటప్పుడు, అంత్యక్రియలు జరిగేటప్పుడు పూర్తి పరదాను పాటించాలని, గుసుల్ చేయించేటప్పుడు నా భర్త తప్ప వేరే వారి సహాయం తీసుకోకూడదని, అంత్యక్రియలప్పుడు ఎక్కువ జనసందోహం ఉండకుండా చూడమని చెప్పారు. కనుక ఫాతిమా రజియల్లాహు అన్హా వారు పరమపదించిన తరువాత ఆమె జనాజా అదే విధంగా తీసుకెళ్ళారు. అతికొద్ది మందికి మాత్రమే జనాజాలో పాల్గొనే అవకాశం లభించింది. ఎందుకంటే రాత్రిపూట మృతి చెందారు. హజ్రత్ అలీ రజియల్లాహు అన్హు వారు వారి వీలునామా ప్రకారము రాత్రి పూటే అంత్యక్రియలు పూర్తిచేశారు. హజ్రత్ అబ్బాస్ రజియల్లాహు అన్హు జనాజా నమాజు చేయించారు. అలీ రజియల్లాహు అన్హు, హజ్రత్ ఫజ్ల్ ఇబ్నె అబ్బాస్ రజియల్లాహు అన్హు వారు ఆమెను సమాధిలో వుంచారు. దారే అఖీల్‌కు ఓ మూలన ఖననం చేశారు.

హజ్రత్ ఫాతిమా రజియల్లాహు అన్హాకు ఆరుగురు సంతానం కలిగారు. హజ్రత్ హసన్, హజ్రత్ హుసైన్, హజ్రత్ ముహ్సిన్, హజ్రత్ ఉమ్మె కుల్‌సూమ్, హజ్రత్ రుఖియా, హజ్రత్ జైనబ్ రజియల్లాహు అన్హుమ్ అజ్మయీన్. ముహ్సిన్, రుఖియాలు బాల్యంలోనే చనిపోయారు. హజ్రత్ హసన్, హుసైన్, ఉమ్మె కుల్‌సూమ్, జైనబ్ ఇస్లామీయ చరిత్రలో పేరుగాంచిన ప్రముఖ వ్యక్తిత్వాలుగా ప్రసిద్ధి చెందారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారి వంశం హజ్రత్ ఫాతిమా రజియల్లాహు అన్హా గారి ద్వారానే ముందుకు కొనసాగింది.

తల్లిదండ్రుల స్థానాన్ని గుర్తించండి



దివ్య ఖుర్ఆన్ లో అల్లాహ్ ఈ విధంగా పేర్కొన్నారు:

వ కజా రబ్బుక అల్లా తాబుదూ ఇల్లా ఇయ్యాహ్ వ బిల్ వాలిదైని ఇహ్సానా ఇమ్మా యబ్లుగన్న ఇందకల్ కిబరు ఇహ్దాహుమా ఓ కిలాహుమా ఫలా తకుల్ లహుమా ఉఫ్ఫివ్ వలా తన్హర్ హుమా వకుల్ లహుమా కౌలన్ కరీమా వఖ్ఫిజ్ లహుమా జనాహజ్ జుల్ మినర్రహ్మాహ్ వకర్ రబ్బిర్హమ్హుమా కమా రబ్బయానీ సగీరా

"మీరు కేవలం అల్లాహ్ ను మాత్రమే ఆరాధించాలని, తల్లిదండ్రులతో మంచిగా వ్యవహరించాలని, ఒకవేళ వారిలో ఒక్కరు లేదా ఇద్దరూ వృద్ధాప్యానికి చేరుకున్నట్లైతే మీరు వారిని 'ఉఫ్' అని కూడా అనకూడదని, వారిని కసురుకోకూడదని, వారితో మృదువుగా మాట్లాడాలని మరియు వారి కొరకు వినమ్రతతో మీ చేతులను ఎత్తి, "ఓ మా ప్రభువా ! వీరు ఏ విధంగానైతే నా పసితనంలో నా పై కరుణ చూపి నన్ను పెంచారో అదే విధంగా నీవు వారి పట్ల కరుణ చూపు" అని ప్రార్థించాలని అల్లాహ్ నిర్ణయించాడు."

పసితనంలో మీ వల్ల మీ తల్లిదండ్రులకు కష్టం కలిగినప్పటికీ వారు ఆ కష్టాలను ఎంతో సంతోషముతో భరించడమే కాకుండా మీ దీర్ఘాయుష్షు కోసం ప్రార్థిస్తే, నేడు దానికి విరుద్ధంగా వారి వృద్ధప్యం కారణంగా మీకు ఏ చిన్న కష్టం కలిగినా కోపంతో చిందులు త్రొక్కుతూ ఈ ముసలివాళ్ళు చనిపోతే బాగుండు అని కోరుకోవడం ఎంతో దయనీయమైన, విచారకరమైన విషయం.

మరొక చోట అల్లాహ్ ఇలా పేర్కొన్నాడు:

అనిష్కుర్ లీ వలివాలిదైక ఇలయ్యల్ మసీర్

"నా పట్ల మరియు మీ తల్లిదండ్రుల పట్ల కృతజ్ఞత చూపండి. మీరంతా నా వద్దకే మరలిరావలసియున్నది."

హాజ్రత్ ఇబ్నే అబ్బాస్ రజియల్లాహు అన్హుమా గారు ఈ విధంగా తెలియజేసారు:

"దివ్య ఖుర్ఆన్ లో మూడు వాక్యాలు మూడు జత అంశాలకు సంబంధించి ఉన్నాయి. ఒకవేళ ఆ అంశాల జతలో ఒక దానిని ఆచరించి మరొకదానిని ఆచరించకపోయినట్లైతే ఆ ఆచరణ స్వీకరించబడదు. ఆ మూడు వాక్యాలు ఇవి:

1) అతీ ఉల్లాహ వ అతీఉర్ రసూల్

అల్లాహ్ కు, వారి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ కు విధేయత చూపండి.

2) వ అకీమున్ సలాత వ ఆతుజ్ జకాత

నమాజు స్థాపించండి, జకాతు ఇవ్వండి మరియు

3) అనిష్కుర్లీ వలివాలిదైక

నా పట్ల మరియు మీ తల్లిదండ్రుల పట్ల కృతజ్ఞత

చూపండి.

కాబట్టి ఒకవేళ ఒక వ్యక్తి అల్లాహ్ కు విధేయుడై దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ కు అవిధేయుడయినట్లయితే అతడి ఆచరణ స్వీకరించబడదు. అదే విధంగా నమాజ్ చదివినప్పటికీ జకాత్ (విధిదానం) చెల్లించనట్లయితే కూడా అతడి ఆచరణ స్వీకరించబడదు. అదేవిధంగా అల్లాహ్ కు కృతజ్ఞతలు చూపుతూ తల్లిదండ్రుల పట్ల కృతఘ్నత చూపినట్లయితే కూడా అతడి ఆచరణ స్వీకరించబడదు."

అందుకే దైవ ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ ఇలా పేర్కొన్నారు:

"తల్లిదండ్రుల సంతోషంలోనే అల్లాహ్ సంతోషం దాగియున్నది. ఒకవేళ తల్లిదండ్రులకు కోపం తెప్పిస్తే అల్లాహ్ సైతం ఆగ్రహోదగ్రుడౌతాడు."

ఒక పర్యాయం దైవ ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ తన సహచరులను ఉద్దేశించి ఇలా పలికారు: "మీకు అన్నిటికంటే పెద్ద పాపాల గురించి తెలియజేయనా?" ఆ తర్వాత ఆయన సల్లల్లాహు అలైహి వసల్లమ్ ఇలా పలికారు: "అల్లాహ్ తో ఇతరులను సాటి కల్పించడం (షిర్క్) మరియు తల్లిదండ్రుల పట్ల అవిధేయత చూపడం, వారి హక్కులను కొల్లగొట్టడం." ఈ హదీసులో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ తల్లిదండ్రుల పట్ల అవిధేయత చూపడాన్ని దేవునికి సాటికల్పించడం అనే పాపంతో కలిపి చేప్పారు. అనగా ఈ రెండూ ఎంతటి ఘోరమైన పాపాలో అర్థం చేసుకోవచ్చు.

బుఖారీ, ముస్లింలో ఇలా ఉన్నది: "మహాప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ ఇలా పేర్కొన్నారు: తల్లిదండ్రుల పట్ల అవిధేయత చూపే వ్యక్తి, చేసిన మేలును మాటిమాటికీ గుర్తు చేసే వ్యక్తి మరియు మద్యం సేవించే వ్యక్తి స్వర్గంలోకి (తమ శిక్షను అనుభవించకుండా) ప్రవేశించలేరు."

దైవ ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ ఒక పర్యాయం ఈ విధంగా శపించారు: "తల్లిదండ్రుల హక్కులను కొల్లగొట్టే వ్యక్తిని అల్లాహ్ నాశనం చేయుగాక ! తండ్రిని తిట్టే వ్యక్తిని అల్లాహ్ నాశనం చేయుగాక ! తల్లిని తిట్టే వ్యక్తిని అల్లాహ్ నాశనం చేయుగాక !".

మానవుడు చేసే పాపాలకు వెంటనే శిక్ష విధించకుండా ఉపేక్షించినప్పటికీ తల్లిదండ్రుల పట్ల అవిధేయత చూపే వ్యక్తికి అల్లాహ్ ఇహలోకంలోనే శిక్షను విధిస్తాడు అని హదీసులో వున్నది. అయితే పశ్చాత్తాపంతో క్షమించమని అల్లాహ్ ను వేడుకున్న వ్యక్తిని అల్లాహ్ తప్పక క్షమిస్తాడు.

కఅబ్ అహ్బార్ (రజియల్లాహు అన్హు) ఈ విధంగా పేర్కొన్నారు: తల్లిదండ్రుల పట్ల అవిధేయత చూపే వ్యక్తిని వెంటనే శిక్షించేందుకు గాను అతడి ఆయుష్షును అల్లాహ్ తగ్గించేస్తాడు. అదే విధంగా తల్లిదండ్రుల పట్ల విధ్యేయుడిగా మెలిగే వ్యక్తి మరిన్ని మంచి కార్యాలు చేసుకోగలిగేందుకు గాను అల్లాహ్ అతడి ఆయుష్షును పెంచేస్తాడు.

ఒక సారి హజ్రత్ ఉమర్ (రజియల్లాహు అన్హు) గారు ఒక వ్యక్తి తన తల్లిని భుజాలమీద మోసుకుంటూ కాబా గృహ ప్రదక్షణ చేస్తుండగా చూసారు. ఆ వ్యక్తి హజ్రత్ ఉమర్ (రజియల్లాహు అన్హు) ను ఇలా ప్రశ్నించాడు: "నేను నా తల్లి హక్కును సంపూర్ణంగా నెరవేర్చినట్లేనా?" అందుకు సమాధానంగా హజ్రత్ ఉమర్ (రజియల్లాహు అన్హు) గారు ఇలా పలికారు: "లేదు, ఆమె హక్కు నుండి కనీసం ఒక్క వంతు కూడా మీరు నెరవేర్చలేదు. అయినప్పటికీ ఆమెతో మంచిగానే వ్యవహరిస్తున్నావు. ఈ చిన్న కార్యానికి కూడా

అల్లాహ్ నీకు పరలోకంలో గొప్ప ప్రతిఫలాన్నే ప్రసాదిస్తాడు."

తల్లి పాదాల క్రింద స్వర్గం ఉన్నదని ఒక హదీసులో చెప్పబడింది. "తండ్రి స్వర్గం యొక్క ముఖద్వారం వంటివాడు. దానిని నీవు పరిరక్షించుకుంటావో, నాశనం చేసుకుంటావో నీ ఇష్టం" అని మరొక హదీసులో చెప్పబడింది.

హజ్రత్ అబూ బకర్ బిన్ అబీ మర్యం (రజియల్లాహు అన్హు) గారు ఈ విధంగా పేర్కొన్నారు: తల్లిదండ్రులను కొట్టిన వ్యక్తిని చంపేయాలని దైవగ్రంథమైన తౌరాత్ లో నేను చదివాను.

తన తల్లిదండ్రుల పట్ల అవిధేయత చూపకుండా నమాజ్, రోజా, జకాత్ వరియు హజ్ లను సక్రమంగా ఆచరించిన వ్యక్తి పరలోకంలో నబియ్యీన్, "సిద్దీఖీన్", "షహదా", మరియు "సాలిహీన్" సహచర్యంలో ఉంటాడని ఒక హదీసులో దైవ ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ తెలిపారు.

దైవ ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు ఇలా పేర్కొన్నారు: మేరాజ్ ప్రయాణంలో ఒక మానవ సమూహం, ముఖం ఆధారంగా నరకాగ్నిలో వ్రేళాడదీయబడి ఉండటాన్ని నేను చూసి దైవదూత హజ్రత్ జిబ్రయీల్ (అలైహిస్సలామ్) ను వారు ఎవరు? అని ప్రశ్నించాను. దానికి వారిలా సమాధానమిచ్చారు: "వారు ఇహలోకంలో తమ తల్లిదండ్రులను నిందిస్తూ మాట్లాడేవారు."

వృత్తాంతము: దైవ ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి కాలంలో అల్ఖమహ్ అనే ఓ సహాబీ (దైవ ప్రవక్త సహచరులు) ఉండేవారు. ఆయన ఎన్నో సత్కార్యాలలో పాలుపంచుకునేవారు మరియు ఎక్కువగా దైవారాధనలోనే వుండేవారు. ఆయన ఒకసారి అనారోగ్య స్థితిలో మరణానికి చేరువయ్యారు. ఆయన భార్య తన భర్త ఆఖరి ఘడియల్లో ఉన్నారని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ కు కబురు పంపారు. దైవ ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ వెంటనే సుహైబ్, హజ్రత్ అమ్మార్ మరియు హజ్రత్ బిలాల్ (రజియల్లాహు అన్హుమ్) ను ఆయన వద్దకు వెళ్ళి కలిమహ్ పఠించమని పురమాయించవలసిందిగా ఆదేశించారు. వారు వెళ్ళి హజ్రత్ అల్ఖమహ్ (రజియల్లాహు అన్హు) ను కలిమహ్ పఠించవలసిందిగా సూచించారు. అయితే ఆయన కలిమహ్ ను పఠించలేకపోవడాన్ని గమనించి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ కు కబురు చేశారు. అప్పుడు దైవ ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు "వారి తల్లిదండ్రులలో ఎవరైనా సజీవులుగా ఉన్నారా? అని ప్రశ్నించారు. వారి తల్లి బ్రతికేవున్నారని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారికి తెలియజెయబడింది. అప్పుడు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు ఆమెను పిలిపించి "తల్లీ ! నీ కుమారుడు ఎలాంటివాడు? నీతో అతడు ఎలా వ్యవహరించేవాడు?" అని ప్రశ్నించారు. దీనికి సమాధానంగా ఆమె ఇలా పలికింది: "నా కుమారుడు క్రమము తప్పకుండా నమాజు చదివేవాడు, రంజాన్ నెలలో ఉపవాసాలు వుంటాడు, చాలా దానధర్మాలు చేస్తుంటాడు. కాని నాకు వాడంటే గిట్టదు. ఎందుకంటే నా విషయంలో వాడు తన భార్యకు అధిక ప్రాముఖ్యతనిచ్చేవాడు. ఇది విని దైవ

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ ఇలా పలికారు: అల్ఖమహ్ తల్లి అతని పట్ల అసంతృప్తితో ఉన్న కారణంగానే ఆయన తన ఆఖరి ధశలో కలిమహ్ ను పఠించలేకపోతున్నాడు. ఆ తరువాత దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు హజ్రత్ బిలాల్ రజియల్లాహు అన్హు గారిని ఇంధనము తీసుకురమ్మని ఆదేశించారు. ఇది విన్న ఆ వృధ్ధురాలు "ఆ ఇంధనము తో మీరు ఏం చేస్తారు?" అని ప్రశ్నించింది. దానికి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహివసల్లమ్ గారు "నీ కుమారుడిని దీనితో కాల్చేస్తాను" అని సమాధానమిచ్చారు. అది విని భయకంపితురాలై ఆ వృధురాలు "ఓ దైవ ప్రవక్తా ! నేను దీన్ని యలా సహించగలను?" అని పలికింది. అప్పుడు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు ఇలా అన్నారు: "దైవం విధించే శిక్ష ఇంతకంటే ఘోరంగా వుంటుంది, కాబట్టి నీ కుమారుడిని క్షమించి అతడితో సంతుష్టురాలివయిపో. లేకుంటే నీ ఆగ్రహం కారణంగా అతడి నమాజు, రోజహ్ మరియు దానధర్మాలు అతడిని దేవుని శిక్ష నుండి ఏమాత్రము తప్పించలేవు." అప్పుడు ఆ వృధురాలి ఇలా పలికింది: "ఓ దైవ ప్రవక్తా ! నేను అల్లాహ్‌ను, దైవదూతలను మరియు ఇక్కడ హాజరైనవారందరినీ సాక్షులుగా ఉంచి నా కుమారుడిని క్షమిస్తున్నట్లుగా ప్రకటిస్తున్నాను." అప్పుడు దైవ ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు హజ్రత్ అల్ఖమహ్ రజియల్లాహు అన్హు గారి నోటి వెంట కలిమహ్ ఉచ్చరించబడుతున్నదో లేదో తెలుసుకొని రమ్మని పురమాయించారు. హజ్రత్ బిలాల్ రజియల్లాహు అన్హు గారు హజ్రత్ అల్ఖమహ్ రజియల్లాహు అన్హు గారి వద్దకు వెళ్ళగా ఆయన నోటి నుంచి పవిత్రమైన కలిమహ్ పదాలు ఉచ్చరించబడుతున్నాయి. అప్పుడు హజ్రత్ బిలాల్ రజియల్లాహు అన్హు గారు అక్కడ హాజరయి ఉన్న ప్రజలను ఉద్దేశించి ఇలా పలికారు: "చూడండి ప్రజల్లారా ! ఈయన తల్లి ఈయన పట్ల సుముఖంగా లేని కారణంగా ఇప్పటి వరకు ఈయన కలిమహ్ పఠించలేకపోయారు. అయితే ఇప్పుడు ఈయన తల్లి ఈయనను క్షమించిన కారణంగా ఇప్పుడు ఈయన కలిమహ్ పఠించగలిగారు." అదే రోజు హజ్రత్ అల్ఖమహ్ రజియల్లాహు అన్హు గారు పరమపదించారు (మరణించారు). దైవ ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు ఆయనను ఖననం చేసేవరకు ఉండి, ఆయన సమాధి వద్ద నిలబడి ఈ విధంగా పేర్కొన్నారు: ఓ అన్సారీలారా ! ఓ ముహాజిర్‌లారా ! బాగా వినండి ! ఎవరైతే మంచిగా వ్యవహరించడంలో మరియు సేవించే విషయంలో తన భార్యకు తన తల్లి కంటే అధిక ప్రాధాన్యతనిస్తాడో అతడి పై దైవదూతలు మరియు ముస్లింలందరి శాపము విరుచుకుపడుగాక ! ఇటువంటి వ్యక్తి యొక్క ఫరజ్ ఆరాధనలు లేదా నఫిల్ ఆరాధనలను అల్లాహ్ స్వీకరించడు. అయితే పశ్చాత్తాప భావంతో తన తల్లిని క్షమాపణ వేడుకోని, ఆమెను సంతృప్తి పరచినట్లైతే అల్లాహ్ తప్పకుండా క్షమిస్తాడు."

ఈ వృత్తాంతము ద్వారా తల్లి సంతోషములోనే అల్లాహ్ సంతోషము

నిబిడీకృతమయి ఉన్నదని, అలాగే తల్లి ఆగ్రహంలోనే అల్లాహ్ ఆగ్రహం కూడా నిబిడీకృతమయి ఉన్నదని అవగతమౌతుంది.

ఈ వృత్తాంతం ద్వారా మనకు ఒక గొప్ప గుణపాఠం కలుగుతున్నది. తల్లిదండ్రుల విషయం ఎంతో నాజూకైనది మరియు ముఖ్యమైనది. ఈ విషయం పట్ల నిర్లక్ష్యంతో వ్యవహరించడం మూర్ఖత్వానికి నిదర్శనం. ఇంతకు ముందు పేర్కొనబడిన దివ్య ఖుర్ఆన్ మరియు హదీసుల ద్వారా దైవ ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ దృష్టిలో తల్లిదండ్రుల స్థానం ఎంతో గొప్పదని అర్థమవుతున్నది. మన ప్రస్తుత సమాజములో ఇస్లాం ధర్మానికి చెందిన ఎన్నో కోణాలను నిర్లక్ష్యపరిచినట్లుగానే తల్లిదండ్రుల పట్ల ఉత్తమ రీతిలో వ్యవహరించవలసిన విషయాన్ని కూడా పూర్తిగా నిర్లక్ష్యం చేయడం జరుగుతుంది. భార్యల కారణంగా ఎంతో మంది పురుషులు తమ తల్లులను మానసికంగా ఎంతో దు:ఖానికి గురి చేస్తున్నారు తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేయడం ప్రళయదినానికి సంబంధించిన సూచనల్లో ఒక సూచన అని దైవ ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు ఒక సందర్భంలో పేర్కొన్నారు. అయితే కొంత మంది పురుషులు తమ తల్లిని గౌరవించే నేపంతో తమ భార్యను హింసిస్తూ ఆమె హక్కులను పూర్తిగా కాలరాస్తుంటారు. ఇది కూడా ఏమాత్రం సమన్జసనీయం కాదు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మనకు మధ్యస్థ సమాజం అని బిరుదిచ్చారు. అంటే ఏ విషయంలోనూ హెచ్చుతగ్గులకు పాల్పడకుండా మధ్యస్థ రీతిలో వ్యవహరించే సమాజమని భావం. కాబట్టి మనం ప్రతీ ఆచరణలోనూ మధ్యస్థ రీతిలో వ్యవహరిస్తూ ఇస్లామీయ ధార్మిక పండితులను సంప్రదిస్తూ ఉండాలి. అల్లాహ్ మనందరికీ తల్లిదండ్రులను సేవించడానికి సంబంధించిన బాధ్యతలను సక్రమంగా నెరవేర్చే సద్బుద్ధిని ప్రసాదించుగాక ! ఆమీన్ !!

గౌరవనీయులైన పాఠకులారా !

మీ వద్దకు క్రమం తప్పకుండా పైగామ్ ఎ హిదాయత్ మాసపత్రిక పంపబడుతోంది. 85 శాతం మంది బకాయిలు చెల్లించ వలసియున్నది. కాబట్టి వాటిని చెల్లించవలసిందిగా మనవి చేసుకుం టున్నాము. మీ మెంబర్‌షిప్ వివరాలు కవర్ పై అతికించిన మీ అడ్రస్ పై లైన్‌లో ఉంటాయి. మొదటి లైన్‌లో మీరు ఎప్పటి వరకు డబ్బులు చెల్లించారు, ఆ తరువాత మీ మెంబర్‌షిప్ నెంబర్, ఆ తరువాత మీ పూర్తి అడ్రస్ ఉంటుంది. దయచేసి మీరు గనక బకాయీ చెల్లించాల్సి ఉంటే వెంటనే మా అడ్రస్‌కు మనిఆడర్ లేదా మా బ్యాంక్ అకౌంట్‌లో డిపాజిట్ చేయగలరు. అలాగే ఎం.వో ద్వారా చందా పంపే పాఠకులు తమ ఇంటి నెంబరు, పోస్టాఫీసు పిన్‌కోడ్ నెంబరు తదితర పూర్తి వివరాలు తమ చిరునామాలో తెలియపరచ వలెను. అలాగే మాకు చందా అందిన వెంటనే మీరిచ్చిన చిరునామాకు పత్రికను తప్పక పంపిస్తాము. అనుకోని కారణాల వల్ల మీకు పత్రిక అందనట్లయితే మాకు తప్పక తెలియజేయగలరు.

ఇంత వరకు సిద్దీఖ్ దీన్‌దార్ అలియాస్ చన్‌బశ్వేస్వర్ విశ్వాసాలను ఇస్లామీయ ధార్మిక విశ్వాసాలతో పోల్చి చూశాము. వాటి మధ్య ఎటువంటి పోలిక లేదని తెలుసుకున్నాము. ఇకపై అతడు వ్రాసిన పుస్తకాల వెలుగులో మరిన్ని విషయాలు చూడబోతున్నాము.

1. సిద్దీఖ్ దీన్‌దార్ తాను దైవ స్వరూపుడట

అల్లాహ్ తాలా తన కలామ్ (దివ్యవాణి) ద్వారా నన్ను తన స్వరూపుడిగా చేశాడు.

(మొహరే నుబువ్వత్: 27)

2. అల్లాహ్ తాలా మరియు దైవ ప్రవక్త (స) వారు ఒకే నాణానికి వుండే రెండు ముఖాలంట

దేవుడు, దేవుని ప్రవక్త ఇద్దరూ ఒక్కటే. అలాగే దేవుని సహవర్తులు, ప్రవక్త (స) గారి సహవర్తులు ఇద్దరూ ఒక్కటే.

(మొహరే నుబువ్వత్: 31)

గమనిక: ఇక్కడ అతడు అల్లాహ్‌కు సహవర్తులు వున్నట్లు వ్రాశాడు. ఇది షిర్క్ (అల్లాహ్‌కు సాటి కల్పించడం) కాక మరేమిటి?

3. లోక కళ్యాణమార్థం దేవుడే హజ్రత్ ముహమ్మద్ (స) గారి రూపంలో ప్రత్యక్షమయ్యాడట

కర్నే అవ్వల్ (అనగా ప్రవక్త (స) గారి కాలం) లో అల్లాహ్ తాలా (ఇహలోకంలో) ప్రత్యక్షమై ముస్లింలలో పని చేస్తూవున్నాడు. (అనగా సంఘ సంస్కరణ చేస్తూ వున్నాడు).

(మొహరే నుబువ్వత్: 36)

4. సిద్దిఖ్ దీన్‌దార్ తనను తాను ప్రవక్తల పై అధికారము గలవాడిగా, దేవుని స్వరూపుడిగా, ప్రళయ దినాన తీర్పునిచ్చేవాడిగా, కౌసర్ (ఓ సెలయేరు) నుండి లోకుల దాహం తీర్చేవాడిగా, అల్లాహ్ మరియు హజ్రత్ ముహమ్మద్ (స) గారి రూపము దాల్చినవాడిగా అభివర్ణించుకుంటూ తమ కవితలలో ఇలా అంటున్నాడు:

రసూలే ఖుదా మే ఫనాహోకె ముస్లిం
బరోజ్ ముహమ్మద్ హై నబియో కా హాకిమ్
హై మజ్‌హర్ ఖుదాకా ఖురాన్ కా హై ఆలిమ్
హై కాజియే హాషర్ హౌజే కౌసర్ కా కాసిమ్
హై అల్లాహ్ ముహమ్మద్ కా మోమిన్ హీ
హులియహ్
కె హై కల్బే మోమిన్ మే దోనోకా జల్‌వహ్

(మొహరే నుబువ్వత్: 43)

అనగా సిద్దీఖ్ దీన్‌దార్ దైవ ప్రవక్త (స) లో విలీనమై నేడు ముహమ్మద్ గా, ప్రవక్తల పై అధికారము గలవాడిగా నిలిచాడు. అతడే దేవుని స్వరూపుడు, ఖురాన్ జ్ఞానము వున్నవాడు. అతడే ప్రళయదినాన తీర్పు చెప్పేవాడు, కౌసర్ సెలయేరు నుండి (నీటిని) పంచేవాడు. అతడే అల్లాహ్,

ముహమ్మద్‌ల రూపము దాల్చినవాడు, అతడి హృదయములోనే వారిద్దరు వెలిసి వున్నారు.

5. సిద్దీఖ్ టీన్‌దార్ తను ప్రవక్తలందరి కన్నా గొప్పవాడని, హౌదాలో హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ (ర.జి) గారికి సమానుడని, ప్రళయదినాన అతడే అధికారి అని తెలుపుకుంటూ ఈ విధంగా పలికాడు:

కే నబియో మే అప్సరే బాలా భీ హూ మై
సిపెహ్ సాలారే ఆలా భి హూ మై
ముజ్‌సే కో మిలా సానియస్‌నైన్ కా రుత్‌బా
కే ఫజ్లే ఖుదా సే హూ మాలికే ఉక్‌బా [5]

అంటే: ప్రవక్తల పైఅధికారిని నేను, వారందరిలో సైనాధిపతి లాంటి వాడిని నేను, "సానియస్‌నైన్" అనే బిరుదు దక్కింది నాకే, దేవుని దయతో ప్రళయదినానికి అధిపతిని (కూడా) నేనే.

నోట్: "సానియస్‌నైన్" అంటే ఆ ఇద్దరిలో రెండవ వాడు అని అర్థం. దివ్య ఖురాన్ సూరే తౌబహ్: 9/40 లో అల్లాహ్ తాలా, ప్రవక్త (స) గారు హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ (ర.జి) తో కలిసి హిజ్రత్ చేస్తున్న సందర్భములో (మక్కా నుండి మదీనా వలస వెళ్ళే సమయంలో) సౌర్ అనబడే ఓ గుహలో చోటు చేసుకున్న సంఘటనను తెలుపుతూ హజ్రత్ అబూబకర్ (ర.జి) గారిని ఆ ఇద్దరిలో రెండవ వాడిగా సంబోధించారు. కాని ఈ మూర్ఖుడు సానియస్‌నైన్ అని సంబోధించింది నన్ను అని అంటున్నాడు.

6. దేవుడు సిద్దీఖ్ టీన్‌దార్ లో వెలిసాడట

అల్లాహ్ నాలో వెలిసి తన కార్యాన్ని పూర్తి చేశాడు. [6]

7. దేవుడు అతడితో సంభాషిస్తాడట

దేవుని స్వరూపము గలవాని చేతులలో తనను తాను అమ్మేయడం (అనగా అతనికి అంకితం చేసుకోవడం) మనిషి కర్తవ్యం. దేవుని స్వరూపము గలవాడి లక్షణము ఏమిటంటే అతడితో దేవుడు సంభాషిస్తుంటాడు. [7]

8. అతడిపై దైవ వాణి (వహీ) అవతరిస్తుందట, అతడు స్వయంగా దేవుడి నుండి జ్ఞానం పొందుతాడట

ఓ ముస్లింలారా! నేను దేవుడి నుండి జ్ఞానాన్ని పొంది మీకు చెబుతున్నాను. [8]

గమనిక: ప్రవక్త (స) గారి గురించి అవతరించిన దివ్య ఖురాన్ వచనం "వ మా యన్‌తికు అనిల్ హవా ఇన్ హువ ఇల్లా వహ్‌యుయ్ యూహా" ను ఇక్కడ కాపీ కొట్టాడని పాఠకులు గమనించగలరు.

9. దేవుడే అతడ్ని ప్రవక్తగా నియమించి పంపించాడట

దేవుడు తన దాసుడైన సిద్దీఖ్ టీన్‌దార్ చన్‌బశ్వేశ్వర్‌ను 56 శారీరక, స్వాభావిక సూచక చిహ్నాలతో, భూమాకాశాలలో 96 సాక్ష్యాలతో భారత దేశానికి పంపించాడు. [9]

10. దేవుడికున్న అన్ని శక్తిసామర్థ్యాలు తనకు కూడా వున్నాయట

దేవుని ఆజ్ఞతో ఫఖీర్ (సిద్దీఖ్ టీన్‌దార్) దేవుడు చేయగలిగినవన్నీ అతడు కూడా చేయగలడు. [10]

11. దేవుడిలా అతడు కూడా ప్రార్థనలు ఆలకిస్తాడట:

---

5. (మొహరే నుబువ్వత్: 62); (మొహరే నుబువ్వత్: 64); 7. (ఇయాదయే ఇస్లాం); 8. (ఇయాదయే ఇస్లాం); 9. (హిందుస్తాన్ తమామ్ ముసల్మాన్ హైనే వాలా హై: 26); 10. (హిందుస్తాన్ తమామ్ ముసల్మాన్ హైనేవాలా హై: 31); 11. (హిందుస్తాన్ తమామ్ ముసల్మాన్ హైనేవాలా హై: 32, 33);

ఈ విషయంలో ప్రార్థనలు ఆలకించే తాళము చెవి నా చేతులలో వుంది అని ఫకీర్ సిద్దీఖ్ బీన్‌దార్) బల్ల గుద్ది మరీ చెప్పాడు. [11]

12. "ఇన్నద్దీన ఇందల్లాహిల్ ఇస్లాం" "నిస్చయంగా అల్లాహ్ కు సమ్మతమైన ధర్మం కేవలం ఇస్లాం (అల్లాహ్ కు విధేయులు కావడం) మాత్రమే" అని ఖురాన్ 3/19 లో అల్లాహ్ స్పష్టంగా చెబుతుంటే ఇతడు మాత్రం దీనికి విరుద్ధంగా ఏమంటున్నాడో చూడండి:

అన్ని ధర్మాల సాంప్రదాయాలు కరెక్టే (శాస్త్రసమ్మతమైనవే)[12]

13. వాడ్ని అనుసరించనిదే దేవుడ్ని చేరుకోలేరట, ఇది హజ్రత్ ముహ్మద్ (స) గారు కూడా తెలిపారట:

ఈ యుగములో నన్ను పూర్తిగా అనుసరించనిదే ఏ ఒక్కడూ దేవుని వద్దకు చేరుకోలేడు. ఇది నా నోటి మాట కాదు, ఇది హజ్రత్ ముహమ్మద్ (స) గారి ప్రవచనం. [13]

14. వాడి అనుచరులు, అభిమానులు హజ్రత్ మరియమ్ మరియు హజ్రత్ ఈసా అలైహిస్సలామ్ తో సమతూలినవారట:

ఎవరి ఆశ్రమంలో ప్రవక్తల వారసులు జన్మిస్తారో, సాక్షాత్తు మరియమై అక్కడ కూర్చుంటారో (బసచేస్తారో) మసీహాగా (ఎదిగి) బైటికొస్తారో, నాల్గవ ఆకాశము నుండి ఏడవ ఆకాశము వరకు విహరిస్తారో... [14]

15. హజ్రత్ నూహ్, హజ్రత్ యహ్యా, హజ్రత్ మూసా వంటి గొప్ప ప్రవక్తలు సైతం అతడి శిష్యులట (నవూజుబిల్లాహ్.. ఇది వారిని అగౌరవపర్చడం కాకపోతే మరేంటి?)

ఎవరైతే అల్లాహ్ యహ్యా, నూహ్ మరియు మూసా (అ.లై) అని సంబోధించాడో వారు కూడా నా చేతుల మీద "బైఅత్" చేసినవారే. [15]

16. అతడు దైవ ప్రవక్త అంట, వాడి ఆశ్రమం స్వర్గమంట, అతడి ఆశ్రమంలో స్వయంగా అల్లాహ్ తాలా దర్శనమిస్తాడంట:

ప్రవక్తలను చూడని వారు ఇక్కడికొచ్చి చూసుకోవచ్చు, ఇదే స్వర్గం. ఇక్కడ భక్తులకు లభించే గొప్ప బహుమానము దేవుని దర్శనం.[16]

17. ఒక ముస్లింకు ప్రవక్తల వల్ల ఎటువంటి లాభము లేదుగాని, ప్రవక్తలకు ముస్లింల మూలంగా ఎన్నో ప్రయోజనాలు వున్నాయంట:

ఒక ముస్లిం ప్రవక్తలందరికీ పనికొస్తాడు, కాని ఏ ప్రవక్తా ఒక ముస్లింకు ఎందుకూ పనికిరాడు. [17]

18. వాడి అనుచరులను ప్రవక్త (స) గారు ప్రవక్తల జాబితాలో పేర్కొన్నారట:

వీరిని (వాడి శిష్య సమూహాన్ని) ప్రవక్త (స) గారు ప్రవక్తల జాబితాలో చేర్చారు. [18]

19. తన గురించి గొప్పలు చెప్పుకునే వీడు అల్లాహ్ తాలా గురించి అసభ్యకరంగా వ్రాసాడు:

దజ్జాల్ శోధనలో భాగమైన పుంజీవాదము (capitalism) యొక్క అంధకారాన్ని పారద్రోలేందుకు పాత సాంప్రదాయం ప్రకారం

---

12. (హిందుస్తాన్ తమామ్ ముసల్మాన్ హోనేవాలా హై: 43); 13. (దావత్ ఇలల్లాహ్: 3); 14. (దావత్ ఇలల్లాహ్: 3); 15. (దావత్ ఇలల్లాహ్: 91); 16. (దావత్ ఇలల్లాహ్: 94); 17. (ఇమాముల్ జిహాద్: 20); 18. (ఇమాముల్ జిహాద్: 35); 19. (ఇమాముల్ జిహాద్: 30, 31);

అల్లాహ్ ను దొర్కాగ్ని రూపంలో తీసుకొచ్చింది. లేదా అల్లాహ్ స్వయంగా దాన్ని తీసుకొచ్చాడు. [19]

20. ప్రవక్తలను సైతం అవమాన పరుస్తూ ఈ విధంగా వ్రాస్తాడు:

మా విశ్వాసము పరిపూర్ణమైనది, మా స్థితము ఎంతో గొప్పది. ఇటువంటి పరిపూర్ణ విశ్వాస్నాన్ని, గొప్ప స్థాయిని పొందాలని పూర్వం ప్రవక్తలు ఎన్నో ప్రార్ధనలు చేశారు. మా గొప్ప స్థానం నుండి వారు ఎంతో లబ్ధిపొందారు, కాని వారికి లభించిన స్థానం వల్ల మాకు ఎటువంటి లాభము లేదు. [20]

21. దేవునిచే ప్రవక్తగా నియమింపబడిన వారందరూ మానవులందరిలో శ్రేష్ఠులు, గొప్పవారు. కాని చన్‌బశ్వేస్వర్ దీన్ని తిరస్కరిస్తూ ఇలా వ్రాస్తున్నాడు:

ప్రవక్తగా పిలవబడినవారు హజ్రత్ ముహమ్మద్ (స) ను విశ్వసించి వారికి సహాయ సహకారాలు అందిస్తారు. ఈ విధంగా వారు (మన లాంటి) విశ్వాసులై మనకు సహోదరులౌతారు. అంతే కాని మనకంటే శ్రేష్ఠులు, మనకు ప్రభువులు కాజాలరు. [21]

22. సిద్దీఖ్ దీన్‌దార్ మరియు మిర్జా గులామ్ అహ్మద్ ఖాదియాని ఒకే నాణానికి వున్న రెండు ముఖాలు. మిర్జాయిల ఖలీఫా గురించి చన్‌బశ్వేస్వర్ వ్రాసిన మాటలే దీనికి ఆధారాలు

డెక్కన్‌కు సంబంధించి ముహమ్మద్ అహ్మద్ గారు ఇచ్చిన ప్రవచనాల ఆధారంగా నేను అహ్మదీయ వర్గానికి వారు నిజమైన ఖలీఫా అని నమ్ముతున్నాను. [22]

23. దేవుడు మాత్రమే ఎల్లప్పుడూ వుంటాడు. అతడిలా మరణము లేనివారు ఎవ్వరూ లేరు. కాని సిద్దీఖ్ దీన్‌దార్ తాను ఎల్లప్పుడూ వుంటానని అంటున్నాడు

నేను ఎల్లప్పుడూ వస్తూనే వ్యంటాను. [23]

24. దేవుని దైవత్వాన్ని దిక్కరిస్తూ ఎంతో నీచంగా, నిర్భయంగా ఇలా వ్రాస్తున్నాడు:

అల్లాహ్ అనే వాడు ఓ పెద్ద ఫున్‌చక్కర్. అతడు ఎవ్వరికీ అర్ధంకాడు. అతడు ఎవరికైనా అర్ధమైనట్లైతే అతడు అసలు దేవుడే కాడు. [24]

25. సాహిత్యశాస్త్రము, అలంకారశాస్త్రము అలాగే వక్తృత్వములో వాడు హజ్రత్ ముహమ్మద్ (స) గారితో సమతూలినవాడని వ్యాఖ్యానాలు చేస్తాడు:

సిద్దీఖ్ భాష వాస్తవానికి ముహమ్మద్ భాష. అందులోనే మా పై ఖురాను అవతరించింది. [25]

26. తాను ముహమ్మద్ (స) గారి రెండవ జన్మ అని చెప్పుకునేందుకు దివ్య ఖురాన్ వచనముల భావాన్ని సైతం మార్చడానికి కూడా వెనుకాడట్లేదు:

"ఖుంజిర బీహీ కొమన్ లుద్దా" అనగా హజ్రత్ ముహమ్మద్ (స) వారు చివరి కాలంలో దివ్య ఖురాన్‌ను సరళము చేసేందుకు వస్తారు. [26]

27. తాను దేవుడని డైరెక్ట్‌గా చెప్పుకోలేక ఇన్-డైరెక్ట్‌గా ఇలా చెప్పుకుంటున్నాడు:

---

20. (ఖత్మే నుబువ్వత్ కా ఖురానీ మఫ్‌హూమ్: 97); 21. (ఖత్మే నుబువ్వత్ కా ఖురానీ మఫ్‌హూమ్: 81, 82); 22. (ఖాదిమే ఖత్మే నుబువ్వత్: 73); 23. (షంషుజ్ జుహా: 1); 24. (షంషుజ్ జుహా: 1); 25. (షంషుజ్ జుహా: 24); 26. (షంషుజ్ జుహా: 42); 74. (షంషుజ్ జుహా: 76); 27. (సూరతుల్ కహఫ్ కీ అమలీ తఫ్‌సీర్: 35);

నేను కలలో చూశాను, అల్లాహ్ అచ్చం నాలానే వున్నాడు. [27]

28. పదమూడు వందల సంవత్సరాల తరువాత దేవుడు తన రూపంలో ప్రత్యక్షమైనందుకు ఇకపై అతడు ధార్మిక విధులను పాటించనక్కరలేదని వ్రాస్తున్నాడు. [27]

29. చన్‌బశ్వేస్వర్ అనుచరులే ముస్లింలు, అతడ్ని విశ్వసించనివారెవ్వరూ ముస్లింలు కారు:

మా రంగులోకి మారిపోయిన వారే మా బంధువ్వలు. ఇతరులతో మాకు ఎటువంటి బంధుత్వము గాని సంబంధము గాని లేదు. [76]

30. హజ్రత్ ముహమ్మద్ (స) గారు చేసిన ప్రతీ పని దివ్య ఖురాన్ ఆధారంగా చేసినదే. వారి జీవితం దివ్య ఖురాన్ ప్రతిబింబము అని నిస్సంకోచంగా చెప్పవచ్చు. ఇది వారి విశిష్టత. దివ్య ఖురాన్ ను సరైన రీతిలో అర్థం చేసుకోవాలంటే ప్రవక్త (స) గారి ఆచరణాత్మక జీవితాన్ని, వారి బోధనలని పరిశీలించాలి. (లేదా వీటి వెలుగులో వ్రాయబడిన తఫ్సీర్‌ల అధ్యాయనం చేయాలి.) కాని ఇతడు చెప్పేదేమిటంటే:

మేము ఖురాన్ యొక్క ప్రతిరూపము. నేటి యుగములో మా ఆచర్ణాత్మక జీవితమే దివ్య ఖురాన్‌కు సరైన విశ్లేషణకు సాధనము. [77]

31. హదీసు మరియు తఫ్సీర్ గ్రంధాలను తృనీకరిస్తూ ఇలా వ్రాస్తున్నాడు:

ఇవే కాకుండా మరెన్నో అర్థం-పర్థం లేని విషయాలు తఫ్సీర్, హదీసు గ్రంధాలలో వున్నాయి. వాటికి తలా-తోకా ఏమీ వుండదు. మౌలానా అబ్దుస్ గారి ప్రకారం: మతం అంటే? వెర్రోళ్ళ బజారు, తఫ్సీర్ అంటే? అవివేకుల దుకాణాలు. [78]

32. చన్‌బశ్వేస్వర్ అనుచరులలో ఒకడు వాడి గురువైన సిద్దీఖ్ బీన్‌దార్, హజ్రత్ ముహమ్మద్ (స) గారి దివ్య జోతి అని పేర్కొన్నాక, హజ్రత్ మహ్‌దీ (ర.జి) గారిని కించ పరుస్తూ ఇలా వ్రాస్తున్నాడు:

ఇమామ్ మహ్‌దీ వారి (సిద్దీఖ్ బీన్‌దార్) ఇంట్లో నీళ్ళు నింపేవాడు. [79]

33. సిద్దీఖ్ బీన్‌దార్ తాను దేవుడని, ప్రపంచమంతటికి అధిపతి అని చేసిన వ్యాఖ్యానాలు కూడా చూడండి:

మేము యావత్ప్రపంచానికి అధిపతులము. ఆధ్యాత్మిక శక్తులకు వారసులము. [80]

34. చన్‌బశ్వేస్వర్ అనుచరులలో ఒకడు "అల్లాహ్ తన గురువు రూపములో ప్రత్యక్షమయ్యాడని అంటున్నాడు:

పవిత్ర ప్రభువ్య అల్లాహ్ చన్నశ్వేస్వర్ రూపములో ప్రత్యక్షమయ్యాడు. [81]

35. దైవ ప్రవక్తలు అన్ని విధాలా సంపూర్ణులు. వారిలో ఎటువంటి లోపాలు వుండవు. కాని సిద్దీఖ్ బీన్‌దార్‌కు మాత్రం వారిలో కూడా లోపాలు కనిపిస్తాయి:

ప్రతీ ప్రవక్తలో ఏదో ఒక కోణంలో లోపం కనిపిస్తూనే వుంటుంది. [82]

---

76. (శ్రీ చన్‌బశ్వేస్వర్ కా ఏక్ ఖుత్‌బయే నికాహ్: 6, 7); 77. (జుహూరె కుదుసీ: 22); 78. (జుహూరే కుదుసీ: 15, 16); 79. (జుహూరే కుదుసీ: 21); 80. (జుహూరే కుదుసీ: 21); 81. (జుహూరే కుదుసీ: 42, 43); 82. (సర్వరే ఆలం: 2);

36. మనిషికి పేరు ప్రతిష్ఠలు దేవుడు ప్రసాదిస్తాడని అందరికీ తెలుసు. కాని సిద్దీఖ్ దీన్‌దార్ మాత్రం వాటిని తన జాగీరుగా భావిస్తున్నాడు:

నీ భక్తుడికున్న గౌరవ మరియాదలు, వంశ పేరు ప్రతిష్ఠలు ఎలాంటివంటే లోకంలో ఇంకెవ్వరిక్కైనా పేరు ప్రతిష్ఠలు వున్నా అతడు నా తో

(తరియాకే సమ్మె ఆరియహ్: 35)

పాఠకులారా ! ఇప్పటి వరకు మీ ముందుంచబడిన ఆధారాల వెలుగులో మీరు సిదీఖ్ దీన్‌దార్ అలియాస్ చన్‌బశ్వేస్వర్ ఏమిటో, అతడి బోధనలు, అభిప్రాయాలు ఎలాంటివో మీరు తెలుసుకున్నారు. ఇక మీరే చెప్పండి ఇటువంటి వాడు అనుసరించదగిన వాడా? వీడు బోధించిన మాటలను మతిస్థిమితము వున్నవాడు ఎవరైనా దేవుని మాటలని, ఇస్లాం బోధనలని అనగలడా? వీడి వాస్తవ రూపాన్ని వెలుగు లోకి తెచ్చి మేము మా కర్తవ్యాన్ని కొంత వరకు నిర్వర్తించాము. ఇక ఇటువంటి వాడి నుండి తమ విశ్వాసాన్ని కాపాడుకోవడం, దీన్‌దార్ అంజుమన్ వారి నుండి జాగ్రత్త పడడం, ఇతరులకు వీరి పట్ల అవగాహన కల్పించడం ముస్లింలందరి కర్తవ్యం.

అల్లాహ్ తాలా ఇటువావంటి వారందరి నుండి ముస్లిం సమాజాన్ని రక్షించుగాక. ఆమీన్...

ఇదారా అష్రఫుల్ ఉలూమ్ ట్రస్ట్ నుండి తెలుగూ, హిందీ, ఉర్దూ, ఇంగ్లిష్ భషలలో ప్రచురింపబడే ప్రామాణిక మైన ధార్మిక పుస్తకాలు చదవండి.

పుస్తకాలు ఆర్డర్ చేయడానికి లేదా మరిన్ని వివరాలు తెలుసుకొవడానికి ఉత్తరము వ్రాయండి లేదా ఫోన్ చేయండి:

☎ 040-24070681; 7032051048

Fb.com/idaraashrafululoom నుండి కూడా ఉచితంగా డౌన్‌లోడ్ చేసుకోగలరు.

ఖాన్ బహదూర్ ఖాన్
(1781–1860)

పరాయి పాలకుల కబంధహస్తాల నుండి మాతృభూమిని విముక్తం చేసేందుకు తిరుగుబాటు శంఖారావం పూరించిన రొహిల్‌ఖండ్ అధినేత ఖాన్ బహదూర్ ఖాన్ 1781లో జన్మించారు. ఈస్ట్ ఇండియా కంపెనీ పాలకులు కల్పించిన అధికార పదవిని వదులుకొని 70 ఏండ్ల వయస్సుడైన ఖాన్ సాహబ్ 1857 మే 31న రోహిల్‌ఖండ్ రాజధాని బరేలిలో స్వతంత్ర బావుటను ఎగరవేశారు. ఈస్ట్ ఇండియా కంపెనీ పాలకులు, ఆంగ్ల అదికారులను మట్టి కర్పించి రోహిల్‌ఖండ్ నుండి తరిమికొట్టారు. ఈ సందర్భంగా రోహిల్‌ఖండ్ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ "భారతదేశ ప్రజలారా !" అని సంబోధించి చరిత్ర సృష్టించారు. 'మన పవిత్ర స్వాతంత్ర్య దినోత్సవం ఉదయించింది. ఆంగ్లేయులు మోసాలకు పాల్పడవచ్చు. ముస్లింలకు వ్యతిరేకంగా హిందువులను, హిందువులకు వ్యతిరేకంగా ముస్లింలను రెచ్చగొడతారు. ముస్లింలారా ! మీరు పవిత్ర ఖుర్‌ఆన్‌ను గౌరవింస్తున్నట్టయితే, హిందువులారా ! మీరు గోమాతను ఆరాధిస్తున్నట్టయితే, మీలోని స్వల్ప విభేదాలను మరచి ధర్మయుద్ధంలో చేతులు కలపండి. ఒకే పతాకం కింద పోరాడండి. మన హిందుస్థాన్ మీద ఆంగ్లేయుల పెత్తనం సృష్టించిన మరకలను మీ రక్తంతో శుభ్రం చేయండి'' అంటూ హిందూ – ముస్లింలకు పిలుపునిచ్చారు. నిజాయితీపరుడిగా ఖ్యాతిగాంచిన శోభారాం ప్రధానమంత్రిగా, రణరంగ యోధుడు ముహమ్మద్ భక్త్ ఖాన్ సేనానిగా, ఖాన్ బహదూర్ ఖాన్ ప్రజల పాలకుడిగా బాధ్యతలు స్వీకరించారు. స్వతంత్రతకు ప్రతీక అయినటువంటి ఆకుపచ్చ జెండా రోహిల్‌ఖండ్‌లో రెపరెపలాడటం చూసి ఆంగ్లేయులు అదిరిపడ్డారు. హిందూ సోదరుల మనోభావాలను గౌరవిస్తూ ముస్లింల పర్వదినాన గోవుల ఖుర్బానీని ఖాన్ బహదూర్ ఖాన్ నిషేధించారు. ఆ స్ఫూర్తితో ముస్లింలకు వ్యతిరేకంగా హిందువులను, హిందువులకు వ్యతిరేకంగా ముస్లింలను మభ్యపెట్టి, రెచ్చగొట్టి, డబ్బు సంచులతో ప్రజల దేశభక్తిని కొనుగోలు చేసేందుకు ఆంగ్లేయులు సాగించిన కుటిల ప్రయత్నాలను ప్రజానీకం త్రిప్పికొట్టిన వైనాన్ని ఆంగ్లేయాధికారులే తమ నివేదికలలో పేర్కొన్నారు. చివరకు అపార సైనిక బలగాలతో ఆంగ్లేయ సైన్యాధిపతులు ఖాన్ బహదూర్ ఖాన్ కేంద్ర సాధనమైన బరేలిని చుట్టుముట్టారు. ఆంగ్ల సైన్యాలతో చివరి నిమిషం వరకు పోరాడి, గత్యంతరం లేని పరిస్థితులలో కొద్దిపాటి సైన్యంతో 1858 మే 5న బరేలీ నుండి నేపాల్ అడవుల్లోకి ఖాన్ బహదూర్ ఖాన్ తప్పుకున్నారు. ఆంగ్లేయుల అనుకూలుడు నేపాల్ పాలకుడు జంగ్ బహదూర్ రోహిల్లా నేత ఖాన్ బహదూర్ ఖాన్‌కు ఏమాత్రం సహకరించకపోగా, ఆయనను ఈస్ట్ ఇండియా కంపెనీ అధికారులకు అప్పగించాడు. ఆంగ్లేయులు విచారణ తంతు జరిపి ఆయనతోపాటుగా తిరుగుబాటులో పాల్గొన్న 243 మందికి ఉరిశిక్ష ప్రకటించారు. ఆ శిక్షలను బరేలీలోని బ్రిటీష్ కమీషనర్ పాత కార్యాలయంలో నిర్వహించడంతో సహచరులు, అనుచరులతోపాటుగా ఖాన్ బహదూర్ ఖాన్ 'మా తుఝే సలాం' అంటూ మాతృభూమి మట్టిలో ఐక్యమయ్యారు.

దర్సే ఖుర్ఆన్

بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ

قَالَتِ الۡاَعۡرَابُ اٰمَنَّا ؕ قُلۡ لَّمۡ تُؤۡمِنُوۡا وَلٰکِنۡ قُوۡلُوۡۤا اَسۡلَمۡنَا وَلَمَّا یَدۡخُلِ
الۡاِیۡمَانُ فِیۡ قُلُوۡبِکُمۡ ؕ وَاِنۡ تُطِیۡعُوا اللّٰہَ وَرَسُوۡلَہٗ لَا یَلِتۡکُمۡ مِّنۡ اَعۡمَالِکُمۡ شَیۡئًا ؕ
اِنَّ اللّٰہَ غَفُوۡرٌ رَّحِیۡمٌ ﴿۱۴﴾

కాలతిల్ అరాబు ఆమన్నా కుల్ లమ్ తుఉ్మినూ వలాకిన్ కూలూ అస్లమ్నా వలమ్మా యుద్ఖులిల్ ఈమాను ఫీ కులూబికుమ్ వ ఇన్ తుతీఉల్లాహ వ రసూలహూ లా యలిత్కుమ్ మిన్ ఆమాలికుమ్ షైఆ. ఇన్నల్లాహ గఫూరుర్ రహీమ్.

